# కర్నూలు | నంద్యాల వార్త

15 జూలై, 2024 సోమవారం పేజీలు 4


## శ్రీశైల మల్లన్న సన్నిధికి పోటెత్తిన.. భక్తజనం



**శ్రీశైలంప్రాజెక్టు, జూలై14, ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో ఆదివారంనాడు భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులతో శ్రీగిరి క్షేత్రమంత జనసంధోహంతో నిండుకుంది. భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. కాగా మల్లన్న దర్శనబాగ్యం కొరకు భక్తుల సంఖ్యా పెరగడంతో ఆలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు అల్పాహారం అందజేయడం జరుగుతుంది. ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు. అదే విధంగా భకు_ల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు అదికారుల నుండి ఎప్పటి కప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. కాగా భక్తుల రద్దీతో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.

## సారు.. భలే హుషారు..!



- ఎమ్మిగనూరులో ఇళ్ల పట్టాల గోల్.. మాల్
- రెవిన్యూ రికార్డులు తారుమారు చేసి దొంగపట్టాల వ్యాపారం
- ఖాళీ స్థలాలకు ఇష్టారాజ్యంగా పట్టాలు, పోజిషియన్ సర్టిఫికేట్లు
- బదిలీపై వెళ్లిన రెవిన్యూ అధికారులే సూత్రధారులు
- ఏసిబి వల నుంచి తప్పించుకున్న అవినీతి తిమిగళం



"రాజకీయ నాయకుల అండదండలుంటే చాలు కొందరు అవినీతి అధికారులు రెచ్చిపోతున్నారు. ప్రతి పనికి ఓ రేటు కట్టి నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. గతంలో ఎప్పుడూ లేని విదంగా ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాల్లో జనాన్ని జలగల్లా పీడిస్తున్నారు. ఎదో ఒక చొన్న కారణాన్ని చూపి పని జరగదంటూ బెదిరించి మరీ వసూళ్లకు దిగుతున్నారు. సాధారణంగా అధికారులపై ఫీర్యాదులు చేయడానికి జంకే ఎమ్మిగనూరు ప్రాంత ప్రజలు ఏకంగా ఏసిబి అధికారులను ఆశ్రయించి అధికారులను పట్టిస్తున్నారంటే అవినీతి ఏ స్థాయిలో కొనసాగుతుందో..సామాన్య ప్రజలను ఏవిధంగా ముప్ప తిప్పలు పెడుతున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. బదిలీపై వెళ్లిన రెవిన్యూ అధికారి ఖాళీ స్థలాలలకు ఇళ్ల పట్టాలు, ఖాళీ స్థలాల్లో బండలు వేసుకున్న వారికి పోజిషియన్ సర్టిఫికేట్లు మంజూరు కోసం ఒక్కొక్కరి నుంచి వేల రూపాయలు వసూళ్లు చేసుకొని బదిలీపై వెళ్లి.. ప్రస్తుతం తిరిగి ఎమ్మిగనూరు తహాశీల్దార్‌గా రావడానికి ప్రయత్నం చేస్తున్న అవినీతి తిమిగలం తీరుపై వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం."

*ఎమ్మిగనూరు క్రైం ప్రభాతవార్తః*

## దృశ్యం చిత్రాన్ని తలపిస్తున్న.. వాసంతి అ'దృశ్యం'

- కడచూపునకైనా కానరాని వాసంతి
- అనుభవజ్ఞులైన ఉన్నతస్థాయి అధికారులు దర్యాప్తు చేపట్టాలి..
- బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని అడ్డుకోకుండా ఉండాల్సింది : ఎమ్మెల్యే జయసూర్య
- నిజాలు బయటకు వస్తాయని భయపడుతున్నారా : సిద్ధార్థరెడ్డి





ఒక్క బటన్ నొక్కితే కానరాని విశ్వంలో చంద్రమండలానికి పోయి నమూనాలు సేకరిస్తున్నాము.. ఒక బటన్ నొక్కితే మనం అనుకున్న లక్ష్యాన్ని చేధిస్తున్నాము.. అధునాతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కనపడని గుర్తించలేని చోట కూడా మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుతున్నామే గానీ.. కళ్ల ఎదుట కొన్ని గంటల ముందు అదృశ్యమైన బాలిక అచూకీ వారమైనా కనుగొనలేకపోవడం, అన్నీ తెలిసినా దృశ్యం చిత్రాన్ని తలపిస్తున్న వాసంతి అ'దృశ్యం' కేసు ఇది. తెలుగుతనం ఉట్టిపడే ముక్కుపచ్చలారని గ్రామీణ బాలిక.. కడచూపునకైనా కానరాని వాసంతి.. తల్లిదండ్రుల రోదనలు భగవంతుడికి వినపడినట్లు లేవు.. అందరూ శాఖాహారులే.. కోడి మాయమైనట్లు అతిరథ మహారథులందరూ కేసు నిగ్గు తేల్చాలని అంటున్నా వాసంతి అ.. దృశ్యం కేసు మాత్రం చేధించలేకపోతున్నారు. కారణం ఏమిటి ? ఈ వాసంతి కేసును అనుభజ్ఞులైన ఉన్నతాధికారులు స్వయంగా రంగంలోకి దిగి మరింత లోతుగా దర్యాప్తు చేస్తే గానీ నిజాలు నిగ్గుతేలవని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అంటుడగా.. వాసంతి అచూకీ వెంటనే నిగ్గు తేల్చాలని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి నిప్పులు చెరుగుతుండగా.. నన్ను అడ్డుకుంటే నిజాలు బయటపడతాయా అని భయపడుతున్నారా అంటున్న బైరెడ్డి సిద్దార్థరెడ్డి.. మరి రోజురోజుకు ఉత్కంఠత రేపుతూ, అందరి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న అదృశ్యం కేసును పోలీసులు ఎలా నిగ్గు తేలుస్తారా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు..

*నందికొట్కూరుటౌన్, ప్రభాతవార్త :*

నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజక వర్గంలోని పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో గత అదివారం బోయ మద్దిలేటి సుజాత దంపతుల తొమ్మిదేళ్ల వయస్సు ఉన్న వాసంతి అదృశ్యమైంది. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్వగ్రామం కూడా ముచ్చుమర్రినే. బాలిక అదృశ్యంపై ఎంపీ స్పందిస్తూ వాసంతి అచూకీ తేల్చాల్సి ఒదేనంటూ పోలీసులను గట్టిగా అదేశించింది. దీంతో వెంటనే వాసంతి అచూకీకై పోలీసులు రంగప్రవేశం చేశారు. అయితే అదే గ్రామానికి చెందిన ముగ్గరు మైనర్ బాలురే వాసంతి అదృశ్యానికి కారకులనే విషయం ప్రాథమిక విచారణలో తేలడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. అయితే వాసంతిని ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువలో పడేశామని మైనర్లు తెలుపడంతో పోలీ సులు అ కోణంలో విచారణ చేపట్టారు. గజ ఈతగాళ్లు, పోలీసులు కాలువలో వెతుకు తుండగా నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య విచారణ ప్రాంతానికి చేరుకుని వాసంతి అచూకీ కోసం దగ్గర ఉండి పర్యవేక్షిస్తూ వాసంతి తల్లి దండ్రులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. వెంటనే అక్కడికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కూడా వాసంతి అచూకీకై అధికారులకు పలు సూచనలు చేసి సహకరించారు. అ వెంటనే నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కాలువ వద్దకు చేరుకుని బాధిత కుటుంబాలకు మనో ధైర్యం నింపుతూ నేనున్నాననే భరోసా కల్పించారు. కానీ వాసంతి అచూకీ ఎక్కడా కూడా పోలీసు అధికారులు గుర్తించ లేకపోయారు. చివరకు పోలీసుల జాగిలాలు రంగప్రవేశం చేసినా ఫలితం దక్కలేదు. అప్పటికే మూడు రోజులుగా పోలీసులు వాసంతి అచూకీ కోసం వెతికినా కనీసం అనవాళ్లు కూడా గుర్తించలేక పోవడంతో బాధిత కుటుంబాలు నందికొట్కూరు పోలీసుస్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేస్తూ ధర్నాలు చేపట్టడంతో పోలీసులపై మరింత ఒత్తిడి పెరిగింది. చివరికి ఈ కేసు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోంశాఖ మంత్రి అనిత దృష్టికి వెళ్లడంతో జిల్లా స్థాయి పోలీసులు, అధికారులు ముచ్చుమర్రి బాట పట్టారు. విషయం తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్దార్థరెడ్డి బాధితులను పరామర్శించేందుకు శుక్రవారం ముచ్చుమర్రి గ్రామానికి బయల్దేరగా బ్రాహ్మణకొట్కూరు వద్ద పోలీసులు అతన్ని

• వివరాలు 2లో

## ఊరికి ఊపిరి.. పల్లెకు పట్టం..!

- పంచాయతీలకు ఇక సర్పంచులే రారాజులు..
- పంచాయతీలకు పూర్వ వైభవం..సర్పంచ్‌లకే అధికారాలు..
- వైసీపీ ప్రభుత్వంలో పక్కదారి మళ్లిన పంచాయతీ నిధులు..
- నిర్వీర్యమైన పంచాయతీ వ్యవస్థ తిరిగి గాడిలోకి..
- టీడీపీ ప్రభుత్వంలో పంచాయతీలకు నిధులు..
- పంచాయతీల పరిధిలోకే సచివాలయ ఉద్యోగులు..
- మీసేవ, ఏపీ ఆన్‌లైన్‌ల్లో సేవలు పునరుద్ధరణకు శ్రీకారం..

"దేశానికి పట్టుగొమ్మలు పల్లెలే అన్న గాంధీజీ నినాదం నేడు సాధ్యశ్యమవుతోంది..
ముఖ్యంగా ఊరికి ఊపిరి పల్లెకు పట్టం రాబోతుంది"..



**గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, మౌలిక సదుపాయాలు, వసతులు, ఉపాధి కల్పనకు ప్రతి యేటా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులను గత ర్రాష ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు అందజేయకుండా వాటిని ఇతర అవసరాలకు మళ్లించింది.. దీంతో గత ఐదేళ్లుగా గ్రామ పంచాయతీల పరిస్థితి దయనీయంగ మారింది..ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక సంఘం నుంచి గ్రామాలకు కేటాయించాల్సిన నిధులు ఇవ్వకపోగా కేంద్రం విడుదల చేసిన నిధులను సైతం గత రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు వినియోగించుకోవడంతో గ్రామీణా ప్రాంతాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు..**

**కోసిగి, జూలై 14, ప్రభాతవార్త**

సాధారణంగా పంచాయతీల గ్రామసభల తీర్మాణం ప్రకారం సర్పంచ్ ఆధ్వర్యంలో అవసరమైన పనులను చేయించాలి.. కానీ 2019 నుంచి 2023 వరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు ఇచ్చిన సుమారు రూ.35 వేల కోట్లను దారి మళ్లించి తన సొంత పథకాలకు, వసరాలకు గత రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించింది..పంచాయతీల పరిధిల్లో మైనింగ్ సెస్, ఇసుకలో వాటా నిధులు, రిజిస్ట్రేషన్ ఫీజు, ప్రొఫెషనల్ ట్యాక్సు, ఎంటర్‌టైన్ వమెంట్ ట్యాక్సు, నీటి తీరువా నిధులు, తలసరి గ్రాంటు, గ్రామీణ రోడ్ల నిర్వహణకు ఇచ్చే నిధులు 2019 వరకు గ్రామ పంచాయతీలకు పూర వ్వపు ప్రభుత్వాలు అందజేస్తూ వచ్చాయి.. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు పైసా కూడా అందించలేదు.. 2019 నుంచి 2023 వరకు ఆ నిధులు సుమారు 4 వేల కోట్లు పంచాయతీలకు రావాల్సి ఉంది.. వాటితో పాటు రాష్ట్ర ఆర్థిక సంఘం బకాయి నిధులు రూ. 4వేల కోట్లు అంటే సుమారు రూ.8 వేల కోట్లు పెండింగ్‌లోనే ఉన్నాయి".. గత నాలుగు సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు పంపిన నిధులు పక్కదారి పట్టాయి.. ప్రజలు ఎన్నుకున్నగ్రామ పంచాయతీ సర్పంచ్‌లు చిన్న మంచినీటి కుళాయి వేయించాలన్నా, పారిశుద్ధ్య పనులు చేయించాలన్నా ముఖం చాటేసుకుని తిరిగాల్సి వచ్చింది..గత ప్రభుత్వంలో పంచాయతీ పాలక వర్గాలు ఉన్నా అవి ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోయేలా చేసింది.. దీంతో ప్రజలకు ఏ అవసరం వచ్చినా గ్రామ పంచాయతీలకు కాకుండా సచివాయాలకు పరుగులు తీయాల్సిన పరిస్థితి నెలకుని ఉండేది..సచివాలయ వ్యవస్థ నిర్వహణ బాధ్యత పంచాయతీలకు ఉన్నా అందులో పనిచేసే ఉద్యోగులు పంచాయతీ పాలకుల అజమాయిషిలో లేకుండా పోయారు..అంతేకాక గత ప్రభుత్వం 14, 15వ ఆర్థిక సంఘాల ద్వారాను, ఉపాధి హామీ పథకం ద్వారాను గ్రామ పంచాయతీలకు వేల కోట్ల...

2లో

## నంద్యాల జిల్లాను టూరిజం హబ్‌గా తయారుచేస్తాం

**- చిన్నచెరువు పార్కు, టూరిస్టు రెస్టారెంట్ పరిశీలించిన రాష్ట్ర మంత్రులు, జిల్లా కలెక్టరు**



**నంద్యాల, జూలై 14, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల పట్టణంలోని చిన్నచెరువు గట్టుపై టూరిస్టు రెస్టారెంట్ ,చిన్న చెరువు పార్కును రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టరు జి రాజకుమారి తదితరులు ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ చిన్నచెరువును మరింత అభివృద్ధి చేయడంతో పాటు నంద్యాల చుట్టు ఉన్న శైవక్షేత్రాలన్నింటిని కూడ అభివృద్ధి చేసి జిల్లాను ఏపీ టూరిజంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తామన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో పంచరామాలు ఎలా ఉన్నాయో...ఈప్రాంతంలో నవనందులు కూడ అలానే ఉన్నాయని వాటన్నింటిని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చి నంద్యాల జిల్లాను టూరిజం సర్క్యూట్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. జిల్లాలో శైవ క్షేత్రాలు అధికంగా ఉన్నందున వీటన్నింటిని మరింత అభివృద్ధి చేసి తిరుపతి, శ్రీకళాహస్తి తరహాలో తీర్చిదిద్దేందుకు కృషిచేస్తామన్నారు. జిల్లాను పర్యాటకరంగంగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించి ఆమేరకు చర్యలు తీసుకుంటూ నంద్యాలను టూరిజం హబ్‌గా తయారుచేస్తామని మంత్రి వివరించారు. నిధుల సమీకరణకు ఇబ్బంది లేదని ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ వ్యక్తులను భాగస్వామ్యం చేసుకొని రాబోయే రోజుల్లో పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేసేందుకు కార్యచరణ ప్రణాళిక రూపొందించి అమలుచేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టూరిజంలో పెట్టుబడులు పెట్టేందుకు ఔత్సాహికులు ముందుకు వస్తున్నారని వారందరిని ప్రోత్సహించి ఆంధ్రప్రదేశ్‌ను టూరిజం హబ్‌గా మారుస్తామని మంత్రి చెప్పారు. అటవీ దేవాదాయ పర్యాటకం సంయుక్తంగా సమీకృత ప్రణాళిక తయారుచేసి అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చక్కటి లోకేషన్‌లో చిన్నచెరువుకట్టపై పార్కును అభివృద్ధి చేసి అకర్శించే రీతిలో అందుబాటులోకి తీసుకు రావడం సంతోషకరమన్నారు. చిన్న పార్కులో రెసా ్టరెంట్ బిల్డింగ్ పునఃనిర్మాణ పనులు, చిన్నపిల్లల ఆటవస్తువులకు సంబంధించిన పరికరాలు, అవుట్‌డోర్ జిమ్ ల్యాండ్ స్కేపింగ్ వాకింగ్ ట్రాక్ చెరువు చుట్టు ప్రమాద నివారణ నిమిత్తం ఏర్పాటు చేసే ఐరన్ రక్షణ పెన్సింగ్, ఫుడ్ కౌంటర్, తదితర ఏర్పాట్లు ప్రజలందరు అకర్శించే రీతిలో ఉన్నాయన్నారు. చెరువలో బోటింగ్ చేసేందుకు వీలుగా మోటర్ బోట్లు, పెడల్ బోట్ల నిర్వహణను మంత్రి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు నిరంజన్‌రెడ్డి, ఆర్డిఓ మల్లిఖార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీకి.. భారీ షాక్ ఇవ్వన్ను ఓ వర్గం నాయకులు..!?

: త్వరలోనే మరో పార్టీని మారేందుకు జోరుగా చర్చలు
: బిజెపి పార్టీలో సీనియరులకు అవకాశం లేకపోవడంతోనే ఈ నిర్ణయం
: ఓటు బ్యాంకు ఉన్న నాయకులకు పార్టీలో విలువలు ఎక్కడా
: అతి త్వరలోనే శ్రీశైలం నియోజకవర్గంలో మారుతున్న బిజెపి సమీకరణలు
: బడుగు, బలహీన సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వనందుకు పార్టీ మార్పు




**ఆత్మకూరు జూలై13,ప్రభాతవార్త:** బిజెపి పార్టీలో అంతర్గత రాజకీయాలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్‌డిఎ కూటమి రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికి బిజెపి పార్టీలో వర్గ విబేదాలు అధికంగా ఉండడంతో అతి త్వరలోనే శ్రీశైలం నియోజకవర్గంలో బిజెపి పార్టీకి భారీ షాక్ ఇవ్వనున్న ఓ వర్గం నాయకులని చెప్పవచ్చు. త్వరలోనే మరో పార్టీ మారేందుకు జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి. బిజెపి పార్టీలో సీనియరులకు అవకాశం లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు మరో సమాచారం. ఓటు బ్యాంకు ఉన్న నాయకులకు పార్టీలో విలువ ఇవ్వకపోవడం అనుకున్న పదవులు రాకపోవడంతో పార్టీ మారే యోచనలో ఆ వర్గం ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా బిజెపిలో కీలకంగా రాజకీయాలు కొనసాగిస్తున్న బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వనందుకు రాజకీయ సమీకరణలో కొత్త మార్పులు కొనసాగుతున్నందుకు మరో పార్టీ వైపు మొగ్గు చూపుతన్నట్లు సమాచారం ఈనెలలో జిల్లా వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాల కన్వీనర్లును ఎంపిక చేసిన విషయం అందరికి తెలసిందే. కొందరు బిజెపి పార్టీ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేయడంతో పార్టీ మారే యోచన అధికంగా ఉన్నట్లు మరో సమాచారం ఏదిఏమైనప్పటికి రాష్ట్రంలో ఇప్పుడిప్పుడే రాష్ట్రంలో బలోపేతం అవుతున్న నేపథ్యంలో నియోజకవర్గంలో అత్యదిక ఓటు బ్యాంకు నాయకులు పార్టీ మారుతే రాబోయో రోజులో ఓటు బ్యాంకు కనుమరుగు అయ్యే పరిస్థితి అధికంగా ఉందని చెప్పవచ్చు. బిజెపి పార్టీలో జరుగుతున్న అసమతి, అంతర్గత రాజకీయాలపై పార్టీ పెద్దలు నియోజకవర్గల స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ముందుకు వెళ్తారా అతి త్వరలోనే పార్టీ మారుతున్న మరో వర్గాని సాగనంపేందుకు సిద్దంగా ఉంటారా అనే విషయాని వేచి చూద్దాం.

## బొల్లెద్దుల రామకృష్ణ మృతి బాధకరం : మంత్రి టీజీ భరత్



**కర్నూలు హాస్పిటల్, జూలై 14, ప్రభాతవార్తః** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బొల్లెద్దుల రామకృష్ణ ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందారు. నగరంలోని ఎస్ ఎస్ నగర్‌లో ఆయన ఇంటివద్ద వుంచిన భౌతికకాయాన్ని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ సందర్శించారు. ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను మంత్రి ఓదార్చి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బొల్లెద్దుల రామకృష్ణ మృతి బాధకరమని ఆయన కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి టీజీ భరత్ అన్నారు.

## శ్రీమఠంలో భక్తుల రద్దీ



**మంత్రాలయం, జూలై 14, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. సెలవురోజుకావడంతో శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు. శ్రీమఠం ప్రాకారం, పరిమళ ప్రసాద కౌంటర్లు, అన్నపూర్ణ భోజనశాల, తుంగభద్ర నదీతీరం తదితర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. ఏపినుండేకాక తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. పవిత్ర పుణ్యస్నానం ఆచరించి స్వామివారిని దర్శించుకొని ఆశీర్వాదం పొందారు.

## 150 కుటుంబాలు బీజేపీలోకి చేరిక..

- కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే పార్థసారథి
- ఆదోని అభివృద్ధికి ప్రతిఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే పిలుపు



**ఆదోనిటౌన్, జూలై14, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని 35వ వార్డు కౌన్సిలర్ లలితమ్మ భర్త మధుసూదనశర్మ ఆధ్వర్యంలో రాష్ట్ర మత్స్యకార సంఘం రాష్ట్ర కార్యదర్శి పగడాల నీలకంఠ, భాస్కరరెడ్డి కాలనీ, భీమ్‌రెడ్డి కాలనీ, వైఎస్సార్ నగర్ కాలనీలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన 150 కుటుంబాలు బీజేపీ పార్టీలో చేరారు. ఈ మేరకు ఆదివారం పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. మధుసూదనశర్మ, నీలకంఠ విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే పార్థసారథి ఆదోని అభివృద్ధి కోసం నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవాలనే సంకల్పంతో మేమందరం బీజేపీ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఆదోని అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడతానని, ఆదోని అభివృద్ధి కోసమే ప్రజలు నాకు ఓటువేసి గెలిపించారని గుర్తు చేశారు. ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి నాకు ఎవరు కలిసి వస్తే వారందరినీ పార్టీలో చేర్చుకుని ఆదోని అభివృద్ధిలో భాగస్వాములమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బడాయి పంపాపతి, బీజేపీ పట్టణాధ్యక్షులు జిందేసాయి, మధుసూదన్, కౌన్సిలర్ చిన్నా, కల్లుబోతుల సురేష్, కృష్ణమోహన్, రవికిరణ్, వేణు, శేఖర్, భాస్కర్, విజయ్, వీరేష్, దస్తగిరి, భరత్, ఈరేష్ తదితరులు పాల్గొన్నారు.




# సారు భలే హుషారు..!

(మొదటి పేజీ తరువాయి ) :

**– సారు భలే హుషారు..!**

ప్రజలకు జవాబుదారితనంగా వ్యవహరించాల్సిన రెవిన్యూ యంత్రాంగం కాసుల కోసం కక్కుర్తి పడుతూ అడ్డదారులు తొక్కుతున్నారు. ప్రతి పనికి ఓ రేటు నిర్ణయించి పైసలు ఇచ్చిన వారికే పనులు చక్కబెడుతూ సామంత రాజుల్లా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం నుంచి నెలసరిగా లక్షల్లో జీతాలు అందుకుంటూ ప్రజలకు ఉచితంగా అందించాల్సిన సేవలను ఖరీదు చేసేశారు. రెవిన్యూ కారాలయంలో రాజ్యమేలుతున్న అవినీతిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నా మాకేంటి అంటూ..అక్కడి ఎన్నికల నేపథ్యంలో బదిలీపై వెళ్లిన అధికారులు బరితెగింపుగా వ్యవహరించారు. బదిలీపై వెళుతున్నాం ఉన్న కాస్త సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అర్రులు చాస్తూ అందినకాడికి దోచుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత కొన్ని నెలల క్రితం ఏసిబి అధికారులు రెవిన్యూ కార్యాలయం పై దాడి చేయడానికి అన్ని విధాల సిద్ధమై వచ్చారు. అయితే ఆ అధికారి దీనిని పసిగట్టి అప్రమత్తమై అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అయితే ఆ కార్యాలయంపై డేగ కన్నులతో ఏసిబి అధికారులు గురి పెట్టారు. కానీ ఇక్కడ అసలైన అవినీతి తిమింగలం తప్పించుకోవడంతో ఇద్దరు అధికారులు ఏసిబి వలకు చిక్కి చిక్కులో పడ్డారు. అయితే అప్పటి నుంచి సారు భలే హుషారుగా తయారైయ్యాడు. దాంతో రెవిన్యూ కార్యాలయంలో ఓ అధికారిని అడ్డుపెట్టుకొని అవినీతికి పాల్పడుతూ ఇళ్ల పట్టాల కోసం, పొజిషియన్ సర్టిఫికేట్ల కోసం వేల రూపాయలు వసూలు చేసినట్లు సమాచారం. ఇలా వందల సంఖ్యలో పొజిషియన్ సర్టిఫికేట్లు, ఇళ్ల పట్టాలు మంజూరు చేసి బదిలీపై వెళ్లిపోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ బదిలీపై వెళ్లిన రెవిన్యూ అధికారి చేసిన పొజిషియన్ సర్టిఫికేట్లు, ఇళ్ల పట్టాలపై పూర్తి స్థాయిలో విచారణ చేసి ఆ రెవిన్యూ అధికారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఎన్నికల అనంతరం బదిలీపై వెళ్లిన రెవిన్యూ అధికారి తిరిగి మరళా ఎమ్మిగనూరు తహాశీల్దార్‌గా రావడానికి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

**– విచారిస్తే అక్రమాలు వెలుగులోకి..!**

ఎమ్మిగనూరు రెవిన్యూ మండల పరిధిలోని ఆయా మండలాల్లో ఖాళీ స్థలాల పేరుతో చేసి ఉన్న అక్రమాలు అన్నీ..ఇన్నీ కావని తెలుసో _ంది. ఎమ్మిగనూరులో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన నివాస స్థలం పట్టాలకు వందలాది దొంగపట్టాలను పుట్టించుకుని బదిలీపై వెళ్లిన రెవిన్యూ అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి ఒక్కో పట్టాను లక్షలకు రేటుకట్టి దాదాపు వందల పట్టాలు అమ్ముకొని కోట్ల రూపాయలు సొమ్ముచేసుకున్నట్లు సమాచారం. ఈ మధ్య కాలంలో కొంతమంది రాజకీయ నాయకులతో పొరంపోగు స్థలానికి రెవిన్యూ అధికారి లక్షల్లో బేరాలు ఒప్పందం చేసుకొని అడ్డగోలుగా పనులు చేసి దొరల్లా వ్యవహరిస్తున్న అధికారుల బండారంపై లోతైన విచారణ జరిపితే ఎన్నో అవినీతి లీలలు వెలుగు చూడనున్నాయి. ఎమ్మిగనూరు మండలంలో గతంలో పనిచేసిన కొంతమంది తహాశీల్దార్లు ప్రభుత్వ భూములను సైతం పెద్దలకు దారాదత్తం చేసి భారీగా ముడుపులు దండుకుని వెళ్లారు. బదిలీపై ఇక్కడికి వచ్చిన వారు సైతం ఉన్న కాస్త సమయాన్ని క్షణం కూడా జారవిడుకుకోకుండా మండలంలో ఎవరెవరికి రెవిన్యూ సేవలు అవసరమో గుర్తించి వారందరికీ రండి బాబు రండి..ఆలస్యం చేస్తే ఆశాభంగం మారేటు ముందే చెబుతున్నాం.. ఇచ్చారంటే మీ పని చక్కబెడుతాం అంటూ లంచాల వ్యవహారాన్ని రెవిన్యూ శాఖలో చాటి చెప్పారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. తహాశీల్దార్ కార్యాలయంలో కూడా అవినీతి ఆకాశాన్ని అంటడమే కాక ప్రజలకు ఉచితంగా అందించాల్సిన సేవలన్నింటినీ దళారి వ్యవస్థ ద్వారా ఖరీదు చేసేసి అందినకాడికి దోచుకొని బదిలీపై వెళ్లిపోయాడు.. అంతేకాకుండా ఎమ్మిగనూరు పట్టణంలోని మిలటరీ కాలనీ, మైనార్టీ కాలనీకి సంబంధించిన ప్రభుత్వ భూమిలో వందలకు పైగా ఖాళీ పట్టాలపై బదిలీపై వెళ్లిన రెవిన్యూ అధికారి అధికార పార్టీ పేరు చెప్పుకొని తిరిగే నాయకుడి నుంచి భారీగా ముడుపులు తీసుకొని ఖాళీ పట్టాలపై సంతకాలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ అక్రమాలపై జిల్లా అధికారులు పూర్తి స్థాయిలో విచారిస్తే అనేక అక్రమాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు వాపోతున్నారు.

**– నా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం..పి.శేషారెడ్డి తహాశీల్దార్**

నేను భాద్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రభుత్వ ఖాళీ స్థలాలకు పట్టా గాని, పొజిషియన్ సర్టిఫికేట్లు గాని చెయ్యలేదు. గతంలో బదిలీపై వెళ్లిన అధికారులే పొజిషియన్ సర్టిఫికేట్లు చేయడం జరిగింది. ఇప్పటి వరకు అవకతవకలపై ఏలాంటి ఫిర్యాదులు రాలేదు..నా దృష్టికి తీసువస్తే వాటిపై పూర్తి స్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటాం.



# ఘనంగా చిన్న సరిగేసు ఉత్సవాలు



**కోవెలకుంట్ల , జూలై 14,ప్రభాతవార్త**

మొహరము వేడుకలు ప్రారంభము కావడముతో వాడ వాడ పీరల చావిడిల్లో పీర్లు వెలిశాయి మొహరము వేడుకలు దాదాపు వారం రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తారు. అందులో బాగంగా కోవెలకుంట్ల పట్టణంలో చిన్న బారముచావిడి వద్ద చిన్న సరిగేసు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈఉత్సవాలో కులమతాలకు అతీతంగా అందు పాల్గొన్ని ఉత్సవాలను విజయ వంతము చేశారు.

# దృశ్యం చిత్రాన్ని తలపిస్తున్న.. వాసంతి అ'దృశ్యం'

(మొదటి పేజీ తరువాయి ) :

అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించారు. మీరు ముచ్చుమర్రికి వెళ్తే శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని బాధితులను ఇక్కడికే పిలిపిస్తామని రూరల్ సీఐ విజయభాస్కర్ బైరెడ్డి సిద్దార్థరెడ్డికి నచ్చజెప్పి ఒప్పించి బాధితులను సిద్దార్థరెడ్డి దగ్గరకు చేర్చారు. ఈ విషయంపై సిద్దార్థరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన కేసు ఇది. ఒక చిన్నారిని ముగ్గురు అత్యాచారం చేశారని బయట వినికిడి. బాధిత కుటుంబాలను పరామర్శించడానికి వెళ్తుంటే నన్ను అపి పోలీసుస్టేషన్‌లో కూర్చోబెట్టి బాధితులను ఇక్కడికే పిలిపించారు. అయితే పోలీసు వ్యవస్థను విమర్శించాలా, ఇతరులను ఇబ్బంది పెట్టాలనే దురుద్దేశ్యం నాలో లేదు. మా సొంత గ్రామం ముచ్చుమర్రి. బాధితులది సొంత ఊరు ముచ్చుమర్రి. వారు బాధలో ఉన్నందున పరామర్శించేందుకు వచ్చాము. ఈ విషయాన్ని పొలిటికల్ ఇష్యూ చేయాలని రాలేదు. మమ్ములను పోలీసులు అపి ఇక్కడ కూర్చోబెట్టడం పద్దతి కాదు. ఎవరి ఒత్తిడితో ఇలా చేశారో వారు అలోచించుకోవాలి. నేను వస్తే నిజాలు బయట పడతాయని భయపడుతున్నారా ? అంతేకాకుండా రాజకీయ నాయకుల ప్రమేయం ఉందని కూడా భయపడుతున్నారా? ఏదేమైనా బాధితులకు న్యాయం జరగాలి, వారి మనస్సులో ధైర్యం నింపాలని బైరెడ్డి సిద్దార్థరెడ్డి అన్నారు. కాగా అదేరోజు డిఐజి విజయరావు వాసంతి మిస్టరీపై పర్యవేక్షించారు. దీంతో మరోసారి మైనర్‌లను సంఘటనాస్థలానికి తీసుకెళ్లగా ఇక్కడ కాదు, అక్కడ.. అక్కడ కాదు.. ఇక్కడ అంటూ తాము చేసిన సంఘటనలను అధికారులకు చూపించడంతో పోలీసులు అవాక్కయ్యారు. మొదట వాసంతిని నీళ్లలో పడేశామని, ఇపుడు కాదంటూ చెబుతుండడంతో పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. వెంటనే మైనర్ బాలుర పెద్దలను విచారించాలని బాధిత కుటుంబీకులు డిమాండ్ చేయడంతో కేసు మరింత తీవ్ర స్థాయికి చేరుకుంది. వాసంతి అదృశ్యం కేసు ఏ క్షణం ఏ మలుపు తిరుగుతుందో ఊహించలేని విధంగా క్షణ క్షణం ఉత్కంఠత రేపుతుంది. పోలీసులు మాత్రం ఈరోజు, రేపట్లో వాసంతి అచూకీ కనుక్కుంటామని అంటున్నా, రోజులు గడుస్తున్నా ఫలితం లేకపోవడంతో వారు చెబుతున్న లక్ష్యాన్ని చేరుకునే పరిస్థితి కనబడడం లేనట్లుందని పలువురు అంటున్నారు. వాసంతి విషయంపై శనివారం నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య స్పందిస్తూ ప్రస్తుతం పోలీసులు వాసంతి అచూకీకై కంటిమీద కునుకు లేకుండా వారి పరిధిలో వారు పని చేస్తున్నా ఇంత వరకు కేసును చేధించలేకపోయారన్నారు. సంఘటన జరిగిన కొన్ని గంటల్లోనే విషయం తెలిసినా చిన్నారి అచూకీ లభించకపోవడంపై కారణాలు ఏమిటని ఎవరూ ఊహించలేని పరిస్థితి నెలకొందని, ఈ విషయంపై మనమంతా అంతర్మథనం చేసుకోవాలన్నారు. వాసంతి ఇప్పటికే కనపడకుండా పోయి వారం కావస్తుందని, అరకొర సాక్ష్యాలు కూడా ఇక గుర్తించలేని పరిస్థితి నెలకొందని, మరింత లోతుగా విచారణ చేపట్టాలంటే పై స్థాయి అనుభవజ్ఞులైన ఉన్నతాధికారులతో దర్యాప్తు చేపడితేగానీ ఈకేసు కొలిక్కి వచ్చే పరిస్థితి కన్పించడం లేదన్నారు. ఈకేసులో నిందితులకు కఠిన శిక్ష విధించాలన్నారు. ఈ సంఘటనలో బాధితులను పరామర్శించేందుకు వస్తున్న వైసీపీ నాయకుడు బైరెడ్డి సిద్దార్థరెడ్డిని బ్రాహ్మణకొట్కూరులో పోలీసులు అడ్డుకోకుండా ఉండాల్సిందని ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. తన సొంత గ్రామం ముచ్చుమర్రిలో ఒక కుటుంబానికి తీరని అన్యాయం జరిగితే, బాధిత కుటుంబాన్ని పరామర్శించడంలో తప్పు ఏమి ఉందని ప్రశ్నించారు. ఏదేమైనా పోలీసులకే సవాల్ విసురుతున్న వాసంతి అదృశ్యం కేసు ఎపుడు వీడుతుందా అని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# ఊరికి ఊపిరి.. పల్లెకు పట్టం..!

(మొదటి పేజీ తరువాయి ) :

రూపాయిలు పంపితే ఆనిధులను గత ప్రభుత్వం దొంగలించి, దారి మళ్లించిందని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచుల సంఘాల ఆధ్వర్యంలోపలు పర్యాయాలు గల్లీ నుండి డిల్లీ దాకా నిరసనలు పోరాటాలు చేసారు.. అయినా వైసీపీ ప్రభుత్వం వీరి ఆక్రంధనను పట్టించుకున్నపాపాన పోలేదు.. డిల్లీ వెళ్లి ధర్నా చేసినా కేంద్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశమంటూ దాట వేసింది..పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్‌కళ్యాణ్ బాధ్యతలు తీసుకున్న మొదటి రోజే అధికారులతో జరిపిన సమీక్ష సమావేశంలో నిధులు దారిమళ్లించబడినట్లు, దుర్వినియోగమైనట్లు అధికారులు ధ్రువీకరించారు.. దీనిని బట్టి గత నాలుగు సంవత్సరాలుగా సర్పంచ్‌లు ఆ సంఘాలుచెప్పిన మాటాలు నిజమయ్యాయి.. పంచాయతీల నిధులు దారి మళ్లించడంలో కారకులైన అధికారులపై చర్యలు తీసుకునే విషయం అటుంచితేప్రస్తుత కూటమి ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టి తిరిగి సర్పంచ్‌లకే అధికారాలు కట్టబెడుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల గ్రామపంచాయతీ సర్పంచ్‌లు హర్షం వ్యక్తం చేస్తున్నా న్రరు..గత ప్రభుత్వం దారి మళ్లించిన నిధులు 14, 15 ఆర్థిక సంఘాల నిధులు రూ.8,629 కోట్లుఅలాగే ఉపాధి హామీ పథకానికి చెందిన వేల కోట్ల రూపాయల నిదులను తిరిగి గ్రామ పంచాయతీలకు ఏ విధంగా ఇవ్వనున్నారో తెలియాల్సి ఉంది.

**సర్పంచ్‌లకే గ్రామ పవర్:** స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు గతంలో పలుమార్లు ఏర్పాటు చేసిన కమిటీలు గ్రామ పంచాయతీలకు నీరు, రోడ్లు, పారిశుద్ధ్యం,వీధిలైట్లు వంటి మౌలిక సదుపాయాలతో పాటుగా, అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ, ప్రభుత్వ, ప్రైవేట్ భూముల పర్యవేక్షణ, ప్రాధమికఆరోగ్య కేంద్రాలు, గ్రామీణ పశువైద్యశాలలు, పాఠశాలలు వంటి 21 అంశాలపై గ్రామ పంచాయతీలకు అధికారాలు ఇవ్వాలని సిఫారసులు చేసాయి.. గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు లేని అదికారాల సంగతి దేవుడెరుగు ఉన్న అధికారాలనే ఊడబెరికిన చందంగా వ్యవహరించింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నెల తిరక్క ముందే గ్రామ పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు నిర్ణయం తీసుకోవడం తో గ్రామస్థాయి రాజకీయ వాతావరణంలో సైతం మార్పులు కనపడుతున్నాయి.. గత వైసీపీ ప్రభుత్వ వైఖరి చూసి గ్రామాల్లో సర్పంచ్‌లు,ఎంపీటీసీలుగా పోటికి ఎవరూ ముందుకు రారు అనే స్థాయి నుండి గ్రామాభివృద్ధికి తాము సైతం అంటూ చదువుకున్న యువత, మహిళలుఒకటొక్కటిగా సరిచేసుకుంటూ ముందుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వం పట్ల సానుకూల వైఖరి కనపడుతోంది..ఏది ఏమైనా పంచాయతీలకుగత పూర్వవైభవంతో పాటు సర్పంచ్‌లకు పవర్ వస్తుండడంతో పల్లెల్లో సందడి కనిపిస్తోంది..

# తమ సొంత నిధులతో ర్యాంప్ నిర్మాణం

**– మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి**

**బనగానపల్లెరూరల్, జూలై 14, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, మదర్‌థెరిసా చర్చి ఎదురుగా ఉన్న కల్వర్టులకు తమ సొంత నిధులతో ర్యాంప్‌ను నిర్మిస్తామని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఆదివారం మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పట్టణంలోని మదర్‌థెరిసా చర్చి, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. అలాగే ఆయా కాలనీల్లోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, మదర్‌థెరిసా చర్చి కాలనీల్లో సీసీ రోడ్లకు సంబంధించిన కల్వర్టు సీసీ రోడ్లు ప్రధాన రహదారికి ఎత్తుగా ఉండడంతో వాహనదారులు, పాదచారులు, కాలనీ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్న విషయాన్ని చర్చి ఫాదర్‌తోపాటు స్థానికులు బీసీ రాజారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన బీసీ రాజారెడ్డి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చేస్తామని భరోసా కల్పించారు. అదే విధంగా ప్రధాన రహదారి నుంచి సీసీ రోడ్డుకు తమ సొంత నిధులను వెచ్చించి ర్యాంప్ వేసి సమస్యను పరిష్కరిస్తానన్నారు. బీసీ రాజారెడ్డి వెంట టీడీపీ నాయకులు ఉన్నారు.



# మాన్వి దేవేంద్రప్పకు కురువ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి

**- కర్నూలు జిల్లా కురువ సంఘం సహాయ కార్యదర్శి కురువ వీరేష్ వినతి**

**కౌతాళంరూరల్, జూలై14, ప్రభాతవార్త;**



కర్నూలు జిల్లా కురువ సంఘం అధ్యక్షులు , టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాన్వి దేవేంద్రప్పకు కురువ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని కర్నూలు జిల్లా కురువ సంఘం సహాయ కార్యదర్శి, కౌతాళం మండలాధ్యక్షులు కురువ వీరేష్ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కురువలను నమ్మి రెండు ఎంపీ, ఒక ఎమ్మెల్యే స్థానాన్ని కేటాయించిన సీఎం చంద్రబాబుకు ముగ్గురిని గెలిపించి కానుకగా ఇచ్చామని గుర్తు చేశారు. అలాగే కర్నూలు జిల్లాలో ఉన్న కర్నూలు జిల్లా కురువ సంఘం అధ్యక్షుడు మాన్వి దేవేంద్రప్పకు ఏపీ కురువ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీ పార్టీ కోసం కష్టపడుతున్నారని, రెండుసార్లు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా, ఒక సారి ఎంపీపీగా, ఒకసారి ఆయన భార్య మాన్వి పద్మావతమ్మ జెడ్పీటీసీగా, రెండుసార్లు ఆదోని టీడీపీ పార్టీ మండలాధ్యక్షుడిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా, ఆదోని వ్యవసాయ మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్‌గా, ప్రస్తుతం మన కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి వెలువడిన జాబితాల్లో టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పనిచేస్తున్నారన్నారు. పశ్చిమ రాయలసీమ ప్రాంతాల్లోని అనంతపురం జిల్లా తర్వాత కర్నూలు జిల్లాలోనే అత్యధికంగా కురువలు ఉన్నారని, ఆదోని ఎమ్మెల్యే టికెట్ ఆశించినా, చివరికి టీడీపీ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే నడుచుకోవడం జరిగిందన్నారు. ఈసారి జిల్లాలో ఏపీ కురువ చైర్మన్ పదవి ఇవ్వాలన్నారు. టీడీపీ పార్టీని నమ్ముకొని పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేశారని, ఇలాంటి వారికి తప్పకుండా పదవి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో కురువ సంఘం నాయకులు కురువ రమేష్, కురువ శివకుమార్, అనిమేష్, భీరప్ప, దేవేంద్ర, రమేష్, వీరలింగ, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇమామ్ ఖాసీం పీర్లకు ప్రత్యేక ఫాతేహాలు సమర్పించిన మాజీ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, జూలై 14, ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణంలో మొహ ర్రం పండుగలో భాగంగా ఆదివారం చిన్నసరిగెత్తు సందర్భంగా తెలుగుపేటకు చెందిన బెస్త సంఘం ఆహ్వానం మేరకు తెలుగుపేటలోని ఇమామ్ ఖాసీం పీర్లకు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి సోదరుడు బీసీ రామనాథరెడ్డిలు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఫాతేహాలు సమర్పించారు. ముందుగా బీసీ సోదరులు తెలుగుపేటకు చేరుకోగానే స్థానిక బెస్త సంఘం వారు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు వారి అతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శేషారెడ్డి, జక్కు సురేష్, జక్కు రామాంజనేయులు, వెంకటప్ప, శివ, కార్పెంటర్ షబ్బీర్, లక్ష్మినారాయణ, జక్కు కిట్టన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు,జూలై14,ప్రభాతవార్త**

శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)ఆదివారంనాడు శ్రీ నటరాజ నృత్య కళాపీఠం,మిర్యాలగూడ,నల్గొండజిల్లా వారిచే పేరిణి నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహాగణపతి,గంగధర,శివాష్టకం,అర్ధనారీశ్వరం,తదితర గీతాలకు,అష్టకాలకు సహస్ర,రాగశ్రీ,శ్రీజ,అక్షత,స్వాతిక,తేజస్విని,లిఖిత,ఆరాధ్య తదితరులు నృత్య ప్రదర్శన చేసారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.




# జీపీఎస్ అమలు కోసం తెచ్చిన గెజిట్ నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలి




**ఆదోనిలీగల్, జూలై14, ప్రభాతవార్త;** జీపీఎస్ అమలు కోసం తెచ్చిన గెజిట్ నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి టి.గాదిలింగప్ప డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ రద్దు కోసం గత 20 సంవత్సరాలుగా ఎన్నో సందర్భాల్లో అనేక పోరాటాలు చేస్తూ ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడం జరిగిందన్నారు. దాని ఫలితంగా రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే ఆ హామీలను విస్మరిస్తున్నాయన్నారు. జీవో నంబర్ 54 ద్వారా సీపీఎస్ స్థానంలో జీపీఎస్ తీసుకురావడాన్ని యూటీఎఫ్ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. జీపీఎస్, సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్‌ను పున:రుద్ధరించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్, సభ్యులు శ్రీనివాసులు, ఎం.మల్లికార్జున, వై.రామాంజనేయులు, నాయకులు నారాయణ, మల్లయ్య, నగేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సాగు నీటి ప్రాజెక్టుల సాధనకై ఉద్యమిస్తాం



**– సిపిఐ పిలుపు**

**కోడుమూరు,జులై 14, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగు నీటి ప్రాజెక్టుల సాధనకై ఉద్యమిస్తామని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.రామచంద్రయ్య పిలుపునిచ్చారు. ఆదివారం కోడుమూరులో జిల్లా రైతు సంఘం సమితి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా రైతు సమితి కార్యదర్శి తిమ్మన్న,రాష్ట్ర కార్యదర్శి జగన్నాథంలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రైతు సంఘం నాయకులు రామచంద్రయ్య మాట్లాడుతూ వరుస కరువు కాటకాలతో అన్నదాత బతకులు చితికి పోయ్యాయన్నారు. ప్రతి ఐదేళ్లకు ఒక సారి ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారిన రైతుల సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మిగిలి పోయ్యాయన్నారు. పాలకులు ఎన్నికల సమయంలో శుష్క వాగ్దానాలు చేయడం తప్పా రైతుల సంక్షేమానికి ఏ ఒక్క పాలక ప్రభుత్వం పాటిపడింది లేదన్నారు. దీంతో రాయలసీమ జిల్లాల్లో అభివృద్ధికి వెనకబాటులో ఉన్న కర్నూలు,అనంతరం పురం జిల్లాల్లో నిత్యం కరువుకాటకాలతో అన్నదాత బతుకులు అగమ్యగోచరంగా తయారయ్యావని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణాలు చేసుకుంటే తప్ప రైతుల కష్టాలు తీరవన్నారు. అందుకే రాయలసీమ ప్రాంతంలో సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు రైతులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ,రైతు సంఘాల నాయకులు బి.రాజు,బి.క్రిష్ణ, చిన్నన్న, మాలిక్, ఎల్లప్ప, ఎం.రాముడు,ఆంజినేయ,శాంతన్న,గోపాల్,మధు,గోవిందు,రాజు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న మొహరం వేడుకలు

**: భక్తులకు దర్శన బాగ్యం కల్పిస్తున్న మౌళాలిస్వామి ఆశీస్సులు**

**: పీర్లచావిడి దగ్గరకు మొక్కులు తీర్చుకునేందుకు వస్తున్న భక్తాదులు**

**: ఈనెల 5వతేది నుంచి 17వతేది వరకు వేడుకలు**



**ఆత్మకూరు జూలై14,ప్రభాతవార్త:** భక్తిశ్రద్దలతో ముందస్తుగానే మొహరం వేడుకలను ఆత్మకూరు పట్టణంలో జోరుగా కొనసాగుతున్నాయి. భక్తుదాల దర్శన బాగ్యం కల్పించేందుకు మౌళాలి స్వామి ఆశీస్సుల కోసం నమ్ముకున్న భక్తులకు కోరికలు తీర్చే పీర్లచావిడి దగ్గరకు వెళ్లి భక్తాదులు వారి మొక్కులు తీర్చుకుంటున్నారు. ఇమామే హుసేన్, ఇమామే హుసేన్ అన్నదముల పేరులతో మొదలైన పీర్ల ఉత్సవ వేడుకలు తరతరాలుగా చరిత్రలు చెప్పే దైవ భక్తిగా పూజిస్తారు. ప్రతి సంవత్సరం జూలై నెల వచ్చిందంటే మొహంర వేడుకలు నిర్వహించేందుకు పది రోజులు ముందరనే పీర్లచావిడిలను ఏర్పాటు చేసి భక్తులకు దర్శన బాగ్యంను కల్పిస్తారు. ఈనెల 5వతేది నుంచి 17వతేది వరకు కొనసాగే మౌళాలి స్వామి ఉత్సవ వేడుకలను భక్తిశ్రద్దలతో ముందుకు కొనసాగించనున్నారు. పట్టణంలో గొల్లపేట, పెద్దపీర్ల చావిడి, ఖల్లవీది, అలిఅగ్బర్, పీర్లచావిడితో పాటు వాకిటిపేట, పలు చోట్ల పీర్ల చావిడిలను ఏర్పాటు చేశారు. భక్తాదులు తమ మొక్కులు తీర్చుకునేందుకు ప్రతిరోజు పూజలు నిర్వహిస్తున్నారు. ఈనెల 17వతేదిన ముగ్గింపు కావడంతో పీర్ల ఉత్సవాలను పట్టణంలో పెద్దఎత్తున్న నిర్వహించేందుకు భక్తాదులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు.



# పోలీసుల పేర్లు చెప్పి డబ్బులు దండుకుంటున్న అజ్ఞాత వ్యక్తులు

: స్టేషన్‌కు ఫిర్యాదు దారులు రావడమే ఆలస్యం

: ఓ కుటుంబ విషయంలో మధ్యవర్తిగా వ్యవహరించి దండుకున్న అజ్ఞాత

: ఘాట్‌గా వార్నింగ్ ఇచ్చిన పోలీసు సార్లు



**ఆత్మకూరు జూలై14,ప్రభాతవార్త:** ఫ్రేండ్లి పోలీసులుగా స్నేహ పూర్వకంగా ఉంటూ వారి ఆత్మగౌరవంను దెబ్బతిసే విదంగా కొందరు అజ్ఞాత వ్యక్తులు పోలీసుల పేర్లు చెప్పి డబ్బులు దండుకుంటున్న తీరుపై పోలీసు సారులు ఏకంగా ఏమి చేయాలనో అర్థం కాలేక పోయింది. ఓ కుటుంబ బార్య భర్తల విషయంలో అజ్ఞాత వ్యక్తులు నగదు రూపంలో వేల రూపాయాలు డబ్బులు ముందుస్తుగానే తీసుకున్నట్లు సమాచారం. ఇద్దరు బార్య భర్తలు కలసి పోలీసు స్టేషన్‌కు వెళ్లి అజ్ఞాత వ్యక్తుల గురించి పోలీసులకు చెప్పడంతో ఒకే సారి దిమ్మతిరిగి పోయింది. ఒక వైపు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులను గౌరవంగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తున్న పోలీసు సార్‌లకు అజ్ఞాత వ్యక్తుల దండుకోవడం అదికమైందని చెప్పవచ్చు. డబ్బుల విషయంలో పిర్యాదు దారులు స్టేషన్‌లో అడుగు పెట్టిన మరుక్షణమే వెంటనే మీ సమస్య మేము పరిష్కరిస్తామంటూ అజ్ఞాత వ్యక్తులు పోలీసు స్టేషన్ చుట్టు ప్రదర్శనలు చేస్తున్నారు. అన్ని విదాలుగా మాకు అండదండలు ఉన్నాయంటూ మీతి మీరిపోతున్న ఇలాంటి అజ్ఞాత వ్యక్తుల వలన నిజాయితిగా పనిచేసే పోలీసు సారులకు చెడ్డపేరు తేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంలో విఫలమైయ్యారని చెప్పవచ్చు. ఒకటి కాదు రెండు కాదు ఒక్కసారి అజ్ఞాత వ్యక్తికి డబ్బు రుసి మరుగుతే ఫిర్యాదు దారుల నుంచి ప్రతిసారి డబ్బులు దండుకోవడమే ప్రారంభించారు. తనకు అంటూ ఒక ప్రత్యేక ఉండాలనుకుంటూ రకరకాలుగా అజ్ఞాత వ్యక్తులు డబ్బు సంపాదన కోసం పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులను పోలీసు సార్‌లు పేర్లు చెప్పి దోచుకోవడమే లక్ష్యంగా ఎంచుకున్నారు. ఇలాంటి వారిపై పోలీసు సార్లు ప్రత్యేక నిఘా ఉంచి కట్టుదిట్టమైన భద్రత కల్పించి పిర్యాదు దారులకు రక్షణ కల్పించాలని పలువురు బాదిత కుటుంబాలు వాపోతున్నారు. ఇటివలే కాలంలో ఓ అజ్ఞాత వ్యక్తి భార్య భర్తల విషయంలో తల దూర్చి పేదరికంలో ఉన్న కుటుంబం దగ్గరకి వెళ్లి మీ పంచాయతీ నేను చేస్తానని చెప్పి వారి వద్ద నుంచి నగదు రూపంలో వేల రూపాయాలు వసూలు చేసిన సంఘటన చూసి పోలీసు సారులే ఆచార్యపోయారు. వెంటనే తిరిగి తీసుకున్న డబ్బు ఇవ్వకపోతే మీపై కేసులు పెట్టి లోపల వేయకతప్పదని హెచ్చరించడంలో వెంటనే ఆ ఆజ్ఞాత వ్యక్తి తిరిగి వారి డబ్బులు వారికి చెల్లించి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఏదిఏమైన్నప్పటికి ఆజ్ఞాత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండండి గుడ్డిగా నమ్మి ఎవరికి డబ్బులు ఇవ్వకుండా ఏదైన సమస్య ఉంటే పోలీసు సారుల దగ్గరకు వెళ్లి పరిష్కరించుకోవాలి తప్పా ఇలాంటి ఆజ్ఞాత వ్యక్తులను నమ్ముకుంటే మోసపోక తప్పదని పలువురు బాదిత ఫిర్యాదు దారులు వాపోతున్నారు.

# అట్టహాసంగా శ్రీదేవిభూదేవి అమ్మవార్ల సమేత శ్రీశ్రీనివాస కళ్యాణ వేడుకలు



**నందికొట్కూరు,జూలై 14,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ దేవస్థానం నందు నారదముని కమిటీ మరియు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి అమ్మవార్ల సమేత శ్రీశ్రీనివాసస్వామి కళ్యాణ వేడుకలు ఆదివారం అట్టహాసంగా జరిగాయి. అలాగే సాయంత్రం ఆరు గంటలకు శ్రీపూరి జగన్నాథస్వామి వారి ఊరేగింపు వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం నుండి శ్రీచౌడేశ్వరీ ఆయం వరకు కోలాటాలతో, సాంస్కృతిక నాట్యాలతో భక్త బృందంతో కన్నుల పండువలా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశేషంగా కృషిచేసిన ఇస్కాన్ సభ్యులు ప్రవీణ్ ప్రభును, మూడు రోజుల కార్యక్రమాలకు సేవలంధించిన కమిటీ సభ్యులకు, తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు సుధాకర్‌శర్మ కు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరబొమ్మ నాగసత్యనారాయణ అభినందనలు తెలిపారు.

# నిరుద్యోగ భృతికి యువనేస్తం ప్రారంభం




**నంద్యాల విద్య, జూలై 14, ప్రభాతవార్తః**
రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఆర్థికసాయం అందించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువనేస్తం పథకాన్ని అమలులోకి తేనున్నారు. అర్హత వున్న నిరుద్యోగయువతకు నిరుదో ్యగ భృతి ఇచ్చేందుకు కొని ్న అర్హతలు, నియమ నిబంధనలు అమలు చేయాలని సూచిస్తు ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. నిరుదో ్యగులు 22 నుంచి 35 సంవత ్సరాల మధ్య వయసు ఉండాలి. ఇంటర్మీడియట్ లేదా డిపొ్లమో, లేదా గురి ్తంపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉండాలి. ఆంధ్రప్రదేశ్ పౌరుడై ఉండాలి. అభ్యర్థి కుటుంబానికి గ్రామీణ ప్రాంతాల్లో 5 ఎకరాల కంటే తక్కువ వ్యవసాయ భూమి ఉండాలి. అభ్యర్థి కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షన్‌దారులై ఉండకూడదు. అన్‌లైన్ రిజిస్ట్రే ్షన్ ప్రాసెస్ కొరకు యువనేస్తం వెబ్‌సైట్ ద్వారా వ్యక్తిగత వ్యవహారాలు, విద్యార్హతలు, ఇతర సమాచారాన్ని నమోదు చేయాలి. అవసరమైన విద్యార్హత, అధార్, పుట్టినతేది, చదువుకున్నటువంటి డాక్యుమెంట్‌లను, అప్లోడ్ చేయాలి. ఫారం పూర్తిచేయకుండానే బటన్ నొక్కకూడదు. ఈడాక్యుమెంట్లు అన్ని అప్లోడ్ చేసిన అనంతరం పరిశీలనకు అధికారులు తనిఖీలు నిర్వహిస్తారు. వెరిఫికేషన్ విజయవంతం అయిన తరువాత ప్రతినెల మీ బ్యాంకు ఖాతాలో నిరుద్యోగ భృతి జమచేయబడుతుంది. అప్లికేషన్ రిజెక్టు అయితే అందించిన డాక్యుమెంట్లు ఇతర సమాచారాన్ని తిరిగి పరిశీలించుకొని హెల్ప్‌లైన్ నంబర్ ద్వారా సరిదిద్దుకోవాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఇస్కాల మాజీ సర్పంచ్ మృతి పార్టీకి తీరనిలోటు

**పాములపాడు, జూలై 14, ప్రభాతవార్తః**
ఇస్కాల గ్రామ మాజీ సర్పంచ్ కురువ రంగన్న మృతి టిడిపి పార్టీకి తీరనిలోటని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆదివారం ఇస్కాల గ్రామంలో రంగన్న మరణించిన విషయం తెలుసుకొని ఎమ్మెల్యే జయసూర్య అక్కడికి చేరుకొని పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతిని తెలిపారు. టిడిపి కార్యకర్తలకు అన్నివిధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు నాగలక్ష్మిరెడ్డి, లింగస్వామి, కలిముల్లా, వెంకటేశ్వర్‌రావు, మద్దిలేటి, పసుపుల శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



# క్రీయాశీలక సభ్యత్వ నమోదు చేపట్టండి

**పాములపాడు, జూలై 14, ప్రభాతవార్తః** ఈనెల 18 నుంచి 28 వరకు జనసేన క్రీయాశీలక సభ్యత్వ నమోదు చేపట్టాలని ఆ పార్టీ నాయకులు రాంభూపాల్, పుల్లయ్య, మొలక శేషులు అన్నారు. ఆదివారం వారు పాములపాడులో మాట్లాడుతూ పదిరోజుల పాటు నాల్గవ విడత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి నియోజకవర్గం నుంచి 50 వాలంటీర్లతో నమోదు ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అశయ సాధనకు పనిచేయాలని జనసైనికులకు పిలుపునిచ్చారు. సభ్యత్వం ద్వారా రూ.5లక్షల ప్రమాద భీమా ఉంటుందని వివరించారు.

# భక్తిశ్రద్దలతో ఇమాంకాశీం సరిగెత్తు

**మంత్రాలయం,జూలై 14,ప్రభాతవార్త:**
మంత్రాలయం మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలు ఆదివారం ఇమాంకాశీం(చిన్న దేవుళ్ళ) సరిగెత్తు కులమతాలకతీతంగా భక్తిశ్రద్దలతో జరరుపుకున్నారు. ముఖ్యంగా మాధవరం, రాంపురం,కాచాపురం, రచ్చుమర్రి,మాలపల్లి, పరమాన్‌దొడ్డి, సింగరాజనహళ్ళి, వగరూరు, వి.తిమ్మాపుర ం, బూదూరు, సూగూరు,చిలకలడోణ,కల్లుదేవకుంట,మంత్రాలయం తదితర గ్రామాల్లో ఈ వేడుకలను జరుపుకున్నారు. మంత్రాలయం పీర్లచావిడిలో కొలువైన ఇమాంకాశీంను భక్తులు దర్శించుకొని ఖాజాహుసేన్‌తాత ఆధ్వర్యంలో నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు.ఈ సందర్భంగా పీర్ల దేవుళ్ళను వివిధ రకాల పుష్పాలు,పట్టువస్త్రాలు,విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐలు గోపినాథ్,కృష్ణమూర్తి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.



# కన్వీనర్ సీట్ల కోటాకు ప్రభుత్వం ఫీజుల ఖరారు



**నంద్యాల విద్య, జూలై 14, ప్రభాతవార్తః** రాష్ట్రంలోని ప్రైవేట్ యూనివరి ్సటిల్లో కన్వీనర్ కోటాకు సీట్లకు ప్రభుత్వం ఫీజులు ఖరారు చేస్తు ఉత్తర్వులు జారీచేసింది. రాబోయే 2024-25 సంవత ్సరం నుంచి 2026-27 విద్యాసంవత ్సరం వరకు ఈ ఫీజులు అమలులో ఉంటాయని ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. మొత్తం 10 యూనివర్శిటిలకు కొత్త ఫీజులు ఖరారు అయ్యాయి. మొహన్‌బాబు యూనివర్శిటి విఐపి యూనివర్శిటికి రూ.1.03 లక్షలు, ఎస్‌ఆర్‌ఎంఏ యూనివర్శిటికి రూ.1.02 లక్షలు, అపోలో యూనివర్శిటికి రూ.99,500లు, బెస్ట్ యూనివర్శిటికి రూ.69,500లు, గోదావరి గ్లోబుల్ యూనివర్శిటి అన్నమాచార్య, అదిత్య, సెంచూరియన్ యూనివర్శిటిలకు రూ.60 వేలుగా ఇంజనీరింగ్ ఫీజులు నిర్ణయించింది. కెఆర్‌ఈఏ యూనివర్శిటిలో ఎంబిఏ కోర్సుకు రూ.97,500 ఫీజు ఖరారు చేసింది. ఈయూనివరి ్సటిలో ఇతర కోర్సులకు కూడ ఫీజులు ప్రభుత్వం నిర్ణయించింది. చిత్తూరు కొత్తకళాశాల విజయం ఇని ్సట్యూట్ అఫ్ టెక్నాలజికి అనుమతులు మంజూరు చేస్తు ఉత్తర్వులు జారీచేసింది.

# జిపిఎస్ అమలుకు విడుదల చేసిన గజిట్‌ను రద్దుచేయాలి

-ఎస్టీయు జిల్లా అధ్యక్షులు




**కర్నూలు విద్య, జూలై 14, ప్రభాతవార్తః** రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించి సిపిఎస్‌ను రద్దుచేసి దాని స్థానంలో జిపిఎస్ గజిట్ విడుదల చేయడం సమంజసం కాదని వెంటనే ఉత్తర్వులను రద్దుచేయాలని ప్రభుత్వాన్ని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు ఎస్ గోకారి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సలాం ఖాన్ ఎస్టీయు భవనం నందు సురేష్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ ఈరాష్ట్రంలో గత ప్రభుత్వం ఉద్యోగులకు సిపిఎస్ స్థానంలో అమోదయోగ్యం కానీ జిపిఎస్ ఇచ్చి మోసం చేయడానికి ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఈప్రభుత్వం జిపిఎస్‌పై గజిట్ జీఓ నం.54 విడుదల చేయడాన్ని ఎస్టీయు పరంగా తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే జీఓనం.54ను రద్దుచేయాలని అందరికి అమోదయోగ్యమైన ఎటువంటి కాంట్రిబ్యూషన్ లేనటువంటి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హమి మేరకు ప్రాథమిక విద్య వ్యవస్థను బలోపేతం చేయడం కొరకు జీఓ నం.117ను రద్దుచేసి ఉన్నత పాఠశాలల్లో ఆంగ్లమాధ్యంతో పాటు సమాంతరంగా తెలుగు, ఉర్దు, కన్నడ మాధ్యమాలను కూడ కొనసాగించాలన్నారు. 12వ పిఆర్సీ అలస్యం అవుతున్న నేపథ్యంలో నిత్యావసర ధరల పెరుగుదలకనుగుణంగా 30 శాతం మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలన్నారు. కేజిబివి ఉపాధ్యాయులకు ఎంటిఎస్ అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో శంకర్, ధనుంజయ, రామాంజనేయులు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం పెంపునకు 20 వేల మొక్కలు

**కర్నూలు మున్సిపల్, జూలై 14, ప్రభాతవార్తః**
నగరమంతా పచ్చదనాన్ని నింపాలన్న నగరపాలక సంకల్పాన్ని అచరణలోకి తెచ్చేందుకు మరో అడుగుపడుతుంది. నగరంలోని ఏకంగా 20 వేల మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చక చక జరుగుతన్నట్లు నగరపాలక సంస్థ కమిషనరు భార్గవ్ తేజ అన్నారు. ఆదివారం సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తొలివిడతగా 5 వేల మొక్కలను నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వీటిని ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా త్వరలో లాంఛనంగా ప్రారంభిస్తామని కమిషనరు పేర్కొన్నారు. మరోవైపు మొక్కల కోసం గుంతలు సులువుగా, వేగంగా సిద్ధమయ్యేందుకు ప్రయోగాత్మకంగా తొలిసారి రెండు ఎర్త్ అగర్ యంత్రాలను ఇప్పటికే తెప్పించగా మంచి ఫలితాలు వస్తున్నాయని మరిన్ని యంత్రాలు తెపి ్వస్తామని కమిషనరు వెల్ల డించారు. రహదారులు, పార్కులు, విశాలమైన ప్రభుత్వ స్థలాల్లో 20 వేలకు పైగా మొక్కలు నాటేందుకు కార్యచరణ సిద్దం చేస్తున్నామన్నారు. ఆగష్టు రెండవ వారానికి నాటడం పూర్తిచేస్తామని కమిషనరు పేర్కొన్నారు.



# శ్రీగిరిలో వైభవంగా పల్లకీ సేవ



**శ్రీశైలంప్రాజెక్టు,జూలై14,ప్రభాతవార్త**
లోక కల్యాణం కోస ం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# నిత్య అన్నదాన పథకంనకు దాతలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు,జూలై14,ప్రబాతవార్త**
శ్రీశైలం మహాపుణ్యక్షే త్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథనకంనకు తెలంగాణా రాష్ట్రం నాగర్ కర్నూల్ వాస్తవ్యులు జి.అశోక్‌కుమార్ కుటుంబ సభ్యులు రూ.1,01,116/-ల విరాళంను,అదే విధంగా కర్నూలు వాస్తవ్యులు బి.లక్ష్మమ్మ అనుదాత రూ.1,00,001/-ల విరాళమును పర్యవేక్షకులు హిమబిందుకు ఇరువురు దాతలు విడివిడిగా ఆదివారంనాడు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం దాతలు విరాళంను అందజేసారు.తదుపరి దాతలకు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రములతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

# వాసంతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి




**నందికొట్కూరు,14,ప్రభాతవార్త:** ముచ్చుమర్రిలో చిన్నారి వాసంతి అదృశ్యమై ఎనిమిది రోజులు అయిన ఇంత వరకు జాడతెలియలేదని ప్రభుత్వం ఆచూకి తెలుసుకునేందుకు తీవ్రంగా కృషి చేయాలని అలాగే చిన్నారి కుటుంబానికి వెంటనే ఎక్స్‌గ్రేషియాతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ప్రకటించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివవారం సి.పి.ఐ.నాయకులు వి.రఘురాంమూర్తి ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ చేసి అనంతరం పటేల్ కడలీలో ధర్నా చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలో గ్రామీణ ప్రాంతాలలో చిన్నారులకు రక్షణ లేకుండా పోయిందని, ఇప్పటికైన ప్రభుత్వం స్పంధించి వాసంతి ఆచూకిని కనిపెట్టి దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి లలితమ్మ, ఏఐటియుసి నాయకులు రాముడు, షేక్షావలి, వీరస్వామి, రామక్రిష్ణ, చాంద్‌బాష తదితరులు పాల్గొన్నారు.

# గోసంరక్షణ నిధికి దాత లక్ష విరాళం

**శ్రీశైలంప్రాజేక్టు,జూలై14,ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న గోసంరక్షణ పథకానికి విరాళంగా గుంటూరు వాస్తవ్యులు పోలిశెట్టి ఆనంద్ గోపిసాయి కృష్ణ కుటుంబ సభ్యులు గొసంరక్షణ నిధికి ఆదివారంనాడు రూ.1,00,116/-లను విరాళంగా పర్యవేక్షకులు టి.హిమబిందు,విరాళమును అందజేసారు.కాగా విరాళం అందజేసిన దాతను దేవస్థానం తరుపున శేషవస్త్రాలతో సత్కరించి విరాళపు రశీదు,దృవపత్రం,లడ్డూ ప్రసాదాలను అందజేసారు.



# మానవతావాది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారూ ...

- బాలిక అత్యాచారానికి గురయి హత్యచేయబడిన వాసంతి గ్రామం సందర్శించండి
- రాష్ట్ర ప్రభుత్వం నిందితులపై కఠినచర్యలు తీసుకొని చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి
- నిరుపేదలైన వాసంతి తల్లిదండ్రులకు రూ. 25లక్షల ఆర్థికసహాయం చేసి ఆదుకోవాలి
- కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంఇచ్చి అమ్మాయి అబ్బాయిని చదివించాలి
- మాజీ ఎంఎల్ఏ వైఎస్ఆర్‌సీపి సీనియర్ నాయకులు లబ్బి వెంకటస్వామి డిమాండ్



**పగిడ్యాల, జూలై 14,ప్రభాతవార్త**

అభంశుభం తెలియనీ 9సంవత్సరాల అమ్మాయిని ముగ్గురు అబ్బాయిలు అత్యాచారం చేసి హత్యచేసిన సంఘటన రాష్ట్రంలో మనసున్న ప్రతి ఒక్కరిని కలిచివేసింది.ప్రతి సంఘటనకు స్పందించే హృదయమున్న మానవతావాది ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గారు.. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి గ్రామ పరిధిలోనికొత్త ఎల్లాల గ్రామాన్ని సందర్శించి. అత్యాచారం చేసి హత్యచేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలనీ నందికొట్కూరు మాజీ ఎంఎల్ఏ లబ్బి వెంకటస్వామి అన్నారు. ఆదివానం వాసంతి తల్లి దండ్రులైన సంగెం మద్దిలేటి సుజాత కుటుంబసభ్యలను మాజీ ఎంఎల్ఏ లబ్బి వెంకటస్వామి పరామర్శించారు. మాజీ ఎంఎల్ఏను చూడగానే వాసంతి తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం కావడంతో ఇంకా ఇద్దరు పిల్లలు ఉన్నారు అధైర్యపడవద్దు అనీ ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. అమ్మాయి ఏమి చదువుతుంది, ఎప్పుడు వెళ్లింది తిరిగిరాకపోవడంతో ఏలాంటి చర్యలు తీసుకున్నారనీ వాసంతి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలో 5వతరగతి చదువుంది. పెద్దఅమ్మాయి జ్యోతి 6వతరగతి, మహేష్ అబ్బాయి 3వతరగతి చదువుతున్నారనీ చెప్పారు. ఆదివారం ఇంటి నుండి ఆడుకునేందుకు వెళ్లిందనీ ఇంత వరకు ఆచూకి లేదనీ అత్యారం చేసి హత్యచేసినట్లు అబ్బాయిలు పోలీసులకు తెలిపారనీ వారం నుండి గాలింపు చర్యలు చేపట్టినా ఫలితంలేదనీ తెలిపారు. మాజీ ఎంఎల్ఏ లబ్బి వెంకటస్వామి మాట్లాడుతూ అల్లారు ముద్దుగా పెంచుకున్న అమ్మాయిని అత్యాచారం చేసి హత్యచేస్తే తల్లిదండ్రుల కడుపుకోత ఎంత వుంటుందో వారికి మాత్రమే తెలుసన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో స్పందించినట్లుగా అధికారంలోకి వచ్చినప్పుడు కూడా స్పందించవలసిన బాధ్యత ఎంతైనావుందన్నారు. కర్నూలులో ప్రీతిబాయిని అత్యాచారం చేసి హత్యచేసినప్పుడు జనసేన పార్టీ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు బాగా స్పందించడంతోపాటు అధికారంలో ఉన్న పార్టీబాధ్యత తీసుకుని న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారనీ ఇప్పుడు కూడా వాసంతి అచూకిలేక వారం రోజులు గడుస్తున్నా రాష్ట్రప్రభుత్వం, అదేవిధంగా మంత్రి నారా లోకేష్ రెడ్ బుక్ చూపిస్తున్నారనీ ఈ సంఘటనపై స్పందించవలసిన బాధ్యఎంతైనావుందన్నారు.శ్రీశైలం ప్రాజెక్టుకోసం ముచ్చుమర్రి పరిసరగ్రామాలు త్యాగాలు చేసిన చరిత్రవుందనీ, అదేవిధంగా నిర్వాసిత కుటుంబాలకు నష్టపరిహారం అందించేవిషయంలో నాటి మాజీ మంత్రి దివంగతనేత బైరెడ్డి శేషశయనారెడ్డి దేశప్రదాని, సుప్రీంకోర్టు న్యాయమూర్తి, లోక్‌సభ స్పీకర్, సిఎంచేతుల మీదుగా లోక్ అదాలత్ ద్వారా చెక్కులు పంపిణీ చేయించిన ఘనత వుందన్నారు. దుర్ఘటన జరగడం దురదుష్టకరమైనదనీ, ప్రతి ఒక్కరు మానవీయ కోణం నుండి అలోచించాలనీ కులమత ప్రాంత రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ సంఘటను తీవ్రంగా ఖండించడంతోపాటు నిందితులకు శిక్షపడాలన్నారు. స్వగ్రామానికి వచ్చి వాసంతి కుటుంబాన్ని పరామర్శించేందుకు వస్తున్న వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని పోలీసులు అడ్డుకోవడం విడ్డూరమన్నారు. వాసంతి ఆచూకి వారం రోజులైన తేల్చకపోవడం ప్రభుత్వ వైఫల్యం వుందన్నారు. పోలీస్ యంత్రాంగాన్ని వినియోగించే అచూకి తేల్చినిందితులను కఠినంగా శిక్షపడేలా చేయడంతోపాటు " రెక్కాడితే డొక్కనిండనీ నిరుపేద కుటుంబం " అయిన వాసంతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 25లక్షలుఆర్థిక సహాయం, జీవనోపాధికోసం ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడంతోపాటు అమ్మాయి, అబ్బాయిని చదివించాలనీ డిమాండ్ చేశారు. లేనిచో కులమత, ప్రాంతం రాజకీయ పార్టీలతో సంబంధంలేకుండా న్యాయం జరిగేంతవరకు అందోళన చేస్తామనీ మాజీ ఎంఎల్ఏ లబ్బి వెంకటస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కాటం రమేష్‌కుమార్‌రెడ్డి, బన్నూరు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రమణ, కోకిల రమణారెడ్డి, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అనుమతులు ఒకచోట.. వ్యాపారం మరోచోట...?

: వ్యవసాయశాఖ అధికారుల అనుమతులు లేకుండా విచ్చలవిడిగా వ్యాపారం
: ఆత్మకూరు వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలో నకిలీ విత్తనాలు జోరుగా బయో మందుల వ్యాపారం
: ఇష్టారాజ్యంగా వ్యాపారాల కొనసాగిస్తే లైసెన్సు రద్దు చేస్తాం - వ్యవసాయశాఖ అధికారి ఏడిఏ ఆంజనేయులు

**ఆత్మకూరు జూలై14,ప్రభాతవార్త:**

రైతన్నల కష్టాని దోచుకునేందుకు వ్యాపార ముసుగులో రకరకల విక్రయాలు చేస్తూ వ్యాపారంను ముందుకు తీసుకెళ్తూన్న నకిలీ విత్తనాలు, బయోమందుల వ్యాపారం అని చెప్పవచ్చు. మొత్తం ఆత్మకూరు వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలో అధికారుల అనుమతులతో దాదాపుగా 60కిపైగా ఫర్టిలైజర్ దుఖాణాలు, విత్తనాల దుఖాణాలు లైసెన్సులతో కొనసాగిస్తున్నారు. అయితే కొందరు ఏకంగా అనుమతులు ఒకచోట వ్యాపారం మరోచోట కొనసాగించే విదంగా జీరో దందాను మొదలు పెట్టారని చెప్పవచ్చు. ఆత్మకూరు మండల పరిధిలోని కురుకుంద, కొత్తపల్లి, పాములపాడు, వెలుగోడు, పలు ప్రాంతాలలో బయో ఎరువుల విక్రయాలు రహస్యంగా కొనసాగించడం ఉపందుకున్నాయని చెప్పవచ్చు. అన్నదాతకు నకిలీ విత్తనాలు, ఎరువులు కట్టబెట్టి యద్దేచ్చగా జీరో వ్యాపారంను కొనసాగిస్తున్నారు. ఈ విషయం వ్యవసాయశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా మా దృష్టికి కొంత మేర సమాచారం వచ్చింది. రైతులను మోసం చేసి వ్యాపారాలు కొనసాగిస్తే లైసెన్సులు రద్దు చేసే విదంగా చొరవ తీసుకుంటామని విలేకరుల ముందు తెలియజేశారు. ఏడిఏమైన్నప్పటికి ఖరీప్ సిజన్‌లో సాగు చేస్తున్న రైతన్నలకు అడుగు గడుగున మోసాలతో కూడిన వ్యాపారాలు కొనసాగుతున్నాయని చెప్పవచ్చు. కొన్ని గ్రామీణ ప్రాంతాలలో రాత్రి వేళ సమయంలో బయో ఎరువులను తీసుకోని వచ్చి విక్రయాలు గుట్టుచప్పుడు కాకుండా రైతుల ఇళ్ళకే చేరవేస్తున్నారని సమాచారం. ప్రస్తుతం వర్షాలు అధికంగా పడడంతో ముందస్తుగా సాగు చేసుకున్న వరి రైతులు, మొక్కజోన్న, పత్తి, ఇతర పంటలు సాగు చేస్తున్న రైతన్నలు తమ పొలాలో ఎరువులు వేసేందుకు షాప్‌ల దగ్గరకు వెళ్లకుండానే నేరుగా ఇళ్ళదగ్గరకు అతి తక్కువ ధరకు మందులు విక్రయాలు కొనసాగిస్తున్నారు. మరో వైపు రైతు భరోసా కేంద్రాలు ఉన్నప్పటికి గ్రామీణ ప్రాంతాలలో రైతులకు ఎలాంటి ఎరువులు, విత్తనాలు, తమ పంటలు సాగు చేస్తున్నారనే విషయాని తెలుసుకోవాల్సిన పరిస్థితి రైతు భరోసా కేంద్రాల అధికారులపై ఉన్నప్పటికి కొందరు ఈ విషయాని చూసిచూడన్నట్లు వదలివేయడంతో ఎంతో మంది రైతులు బయో ఎరువులకు అలవాటు పడి నకిలి మందులు, నకిలి విత్తనాలు తీసుకోని విక్రయాలు కొనసాగిస్తున్నారు. ఖరీప్ సిజన్‌లో రైతన్నలో మోస పోకుండా లైసెను ్స ఉన్న విత్తనాల దుఖాణాల యజమానులు ఇలాంటి జీరో వ్యాపారంను అరికట్టే విదంగా నిఘా ఉంచుకోవాలని పలువురు రైతులు వాపోతున్నారు.

ఈ విషయంపై ఆత్మకూరు వ్యవసాయశాఖ డివిజన్ సహాయ అధికారి ఆంజనేయను ప్రభాతవార్త వివరణ కోరగా... దుఖాణాలు ఒక చోట వ్యాపారం మరోక చోట కొనసాగిస్తున్న నకిలీ విత్తనాలు, బయో మందుల ఎరువులపై కొనసాగుతున్న జీరో వ్యాపారంను అరికట్టేందుకు మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటారని ప్రభాతవార్త ఏడిఏ ఆంజనేయులును వివరణ అడుగగా రైతులను మోసం చేసి వ్యాపారాలు కొనసాగిస్తే అలాంటి షాఫ్‌లను గుర్తించి వారి లైసెన్సు రద్దుచేసే విదంగా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకుంటామని వివరించారు. నకిలి విత్తనాలు నకిలి ఎరువుల వ్యాపారంపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలియజేశారు. రైతు భరోసా కేంద్రాలలో విధులు నిర్వహించే అసిస్టెంట్ వేల్ఫేర్ అధికారులతో సమాచారం సేకరించి త్వరలోనే జీరో వ్యాపారం అరికట్టే విదంగా చొరవ తీసుకుంటామని అన్నారు. మోస పూరితమైన వ్యాపారం కొనసాగించి అధిక దరలకు ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే లైసెన్సు రద్దు చేసే విదంగా చర్యలు తీసుకుంటామని ప్రభాతవార్తకు తెలియజేశారు.

## రాష్ట్రంలో ప్రైవేట్ ఆసుపత్రుల్లో సీజేరియన్ కేసులపై ప్రభుత్వం ఫోకస్

**నంద్యాల, జూలై 14, ప్రభాతవార్త ప్రతినిధిః**

రాష్ట్రవ్యాప్తంగా అధికంగా సిజేరియన్ చేసిన 125 ప్రవేట్ ఆసుపత్రులను సంజాయిషి కోరిన వైద్యఆరోగ్యశాఖ ప్రవేట్ ఆసుపత్రుల్లో 60 నుంచి 70 శాతం సిజేరియన్లు జరుగుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ప్రభుత్వ ఆసుపత్రుల కంటే ప్రవేటు ఆసుపత్రుల్లో మరణాలు జరుగుతున్నట్లు ప్రభుత్వం పేర్కొంటుంది. వైద్య ఆరోగ్యశాఖాధికారులు (డిఎంహెచ్ఓ) అధికారుల నిర్లక్ష్యమే కారణమని కొందరు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. డిఎంహెచ్ఓ కార్యాలయంలో నేటి వరకు ప్రవేట్ ఆసుపత్రుల వివరాలు లేవని ప్రభుత్వం దృష్టికి. ప్రవేట్ ఆసుపత్రుల అనుమతులు, రెన్యువల్ వివరాలు గోప్యంగా పెడుతున్నారని ప్రభుత్వానికి నివేదికలు. జిల్లా వైద్యశాఖ అధికారి పరిధిలో ఎన్ని ప్రవైటు ఆసుపత్రులున్నాయి. వారికి ఎన్ని అనుమతులున్నాయి. ఎన్నింటికి అనుమతులు లేవు అనే సమాచారం బహిర ్గతం చేయకుండా వైద్యశాఖ అధికారులున్నట్లు సమాచారం. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో వైద్యశాఖ అధికారుల నిర్లక్ష్యంపై సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. అయిదేళ్లలో ఎన్ని ప్రవేటు ఆసుపత్రులున్నాయి, ప్రవేటు ఆసుపత్రుల్లో ఎన్ని సిజరేయన్‌లు చేసారో పూర్తి సమాచారం ఇవ్వాలని అధికారులకు త్వరలో అదేశాలు ఇవ్వనున ్నట్లు సమాచారం. సిజేరియన్ అవసరం లేకున్నా కొన్ని ఆసుపత్రుల్లో సిజేరియన్‌లు చేస్తున్నట్లు ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుసో ్తంది. ప్రభుత్వం ప్రవేట్ ఆసుపత్రుల వివరాలు అందించాలని చెప్పడంతో వైద్యశాఖ అధికారుల నోట్లో వెలక్కాయపడినట్లు అయింది. ప్రవేటు ఆసుపత్రులు తనిఖీలు చేసిన వివరాలు ఉన్నాయో లేవో పాపం అసలు ప్రవేట్ ఆసుపత్రులను తనిఖీలు చేసివుంటే కదా వివరాలు ఉండేది. ఏడాదికి మహా అయితే పదో, ఇరవయ్యో చేసి ఉండవచ ్చని తెలుసో ్తంది.

## విద్యార్థిని కొట్టిన ఘటనలో రాజీ కుదిర్చిన ఓ అధికారి

**నంద్యాల విద్య, జూలై 14, ప్రభాతవార్తః**

నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలో ఇటీవల ఓ విద్యార్థిని ఓ ఉపాధ్యాయురాలు కొట్టిన సంఘటన జరిగింది. ఆ విషయంపై ఆ ఉపాధ్యాయురాలిని ఆ శాఖకు సంబంధించిన అధికారులు బెదిరించినట్లు ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఆ ఉపాధ్యాయురాలు నంద్యాల మండలం పనిచేసే బెస్ట్ టీచర్‌లలో పదిమందిలో ఒకరుగా ఉన్నారని సంఘాలు పేర్కొంటున్నాయి. అసలే భర్తను కోల్పోయి మానసికంగా అవేదన చెందుతున్నప్పటికి ఆ ఉపాధ్యాయురాలి పట్ల జరిగిన సంఘటనను గుర్తుచేసి బెదిరిస్తు నీవు సస్పెండ్ అవుతావు అనే మాటలు చెబుతూ ఆ ఉపాధ్యాయురాలి నుంచి ఓ అధికారి రాజీ కుదిర్చినట్లు మాటలు చెప్పి ఫోన్ పే ద్వారా మరోక వ్యక్తికి సొమ్ము ఇప్పించడం జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. ఆ ఉపాధ్యాయురాలు విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తుందని గ్రామ ప్రజలే పేర్కొంటున్నారు. తోడుగా నిలవాల్సిన ఆ గ్రామ పాఠశాల ఉపాధ్యాయులు జరిగిన సంఘటనను కేవలం ఆమె మీదికి మొత్తం నెట్టివేయడం విశేషమని దీంతో బాధ్యతగా చదువుచెప్పే ఉపాధ్యాయులు కూడ ఇబ్బందిపడితే అధికారులు జోక్యం చేసుకొని న్యాయం చేయాల్సింది పోయి ఆమె నుంచి పైసలు వసూలు చేసి వేరేవారికి ఇప్పించడం ఎంతవరకు సమంజసమని విద్యాభిమానులు ప్రశ్నిస్తున్నారు. ఇది చిన్న సంఘటన అయినప్పటికి జిల్లా కలెక్టరు, జిల్లా ఉన్నతాధికారులు ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని సంఘాలు కోరుతున్నాయి.

## ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్‌కు జిల్లా ఎస్పీచే రివార్డు అందజేత

**వెల్దుర్తి,జులై14,ప్రభాతవార్త**

కర్నూలు జిల్లా ఎస్పీ క్రిష్ణకాంత్ చేతుల మీదుగా వెల్దుర్తి సర్కిల్ స్పెషల్ బ్రాంచ్(ఎస్‌బి)లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.ఖాజాహుస్సేన్‌కు ఆదివారం నగదు రివార్డును,ప్రశంసాపత్రాన్ని అందించారు.ఇతను ఎన్నికల ముందు భారీ ఎత్తున రూ.2.35 కోట్ల నగదు,4.5 కేజీల బంగారు,5కేజీల వెండిని ఉన్నతాధికారుల సహాకారంతో పట్టుకున్నారు.రాష్ట్రంలో దొంగిలించబడిన 16 మోటర్‌సైకిళ్లను రికవరీ చేశాడు.స్పెషల్ బ్రాంచ్ విధుల్లో ముందస్తు సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలపి,విధి నిర్వహాణ పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రతిభ కనపరిచారు.దీంతో కర్నూలు జిల్లా ఎస్పీ క్రిష్ణకాంత్ ఐపిఎస్ ఎస్‌బి హెడ్‌కానిసే ్టబుల్ ఖజాహుస్సేన్‌ను ప్రత్యేకంగా అభినందించి వెయ్యి రుపాయల నగదు రివార్డు,ప్రశంసాప త్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బి సిఐ నాగరాజుయాదవ్,కోసిగి సిఐ ప్రసాద్,డిసిఆర్‌బి సిఐ గుణశేఖర్,సిఐ రామయ్యానాయుడు,ఎస్‌బి ఎస్సై మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.




## వాసంతి ఆచూకి కోసం అన్నికోణాల నుండి గాలిస్తున్న పోలీసు యంత్రాంగం

- పోలీసులు జాగిలంతో గాలిస్తున్న ప్రతిసారి అంతరాయం కల్గిస్తున్న వర్షం
- అత్యాచారం చేసి హత్యచేసిన సంఘటన పోలీస్ యంత్రాంగానికి సవాల్
- ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సారు మీరు మాకు న్యాయం చేయండి
- వాసంతి తల్లిదండ్రులు సంగెం మద్దిలేటి, సుజాతులు వేడుకోంటున్నారు



**పగిడ్యాల, జూలై 14,ప్రభాతవార్త**

నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి పరిధిలోని కొత్త ఎల్లా గ్రామానికి చెందిన 5వతరగతి చదువుతున్న సంగెం వాసంతి (9)సంవత్సరాల అమ్మాయిని పాత ముచ్చుమర్రి కి చెందిన ముగ్గురు మైనర్ అబ్బాయిలు ఆదివారం పార్కులో ఆడుకోవడానికి 7వతేది ఆదివారం వెళ్లిన వాసంతిని మాయ మాటలు చెప్పి తీసుకుని వెళ్లి అత్యాచారం చేసి హత్యచేసి ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కాలువలోతోసిన సంఘటన రాష్ర్తంలో సంచనంగామారింది. వాసంతిని అత్యాచారం చేసి హత్యచేశామనీ ఆముగ్గురు అబ్బాయిల ఆచూయి రెండవ తరగతి చదువుతున్న అమ్మాయి ఇచ్చిన ఆదారంతో తీగలాగితే డొంకకదిలిన చందంగా పోలీసుల విచారణలో వారు తాము చేశామనీ ఒప్పుకోడం జరిగింది.దీంతో వాసంతి శవంకోసం అచూకి కోసం పోలీసు యంత్రాంగం రంగంలోకి కర్నూలు నుంచి జాగిలాన్ని దించారు. జాగిలం అమ్మాయి ఆడుకోవడానికి వెళ్లిన ప్రదేశం నుండి ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కాలువ సమీపంలో ఉన్న గుడివద్దకు తీసుకునివెళ్లేలోపు వర్షం రావడంతో అక్కడ అగిపోవడంతో వెనుతిరిగారు. వాసంతి శవం కోసం కాలువలో గాలించేందుకు ఎస్‌డి ఆర్ ఎఫ్ బలగాలను, గజ ఈతగాళ్లను రప్పించారు. వారు గాలించినా ఫలితంలేకపోవడంతో ఎన్‌ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందం వచ్చి కలువలో అదునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అనువనువు ముమ్మరంగా గాలించారు. బృందం కాలువలో శవం లేదనీ తేల్చిచెప్పారు. దీంతో ముగ్గరి బాలురకు సంబంధించిన బందువులను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించారు. బాలురను సంఘటనా స్థలంలోకి తీసుకుని వచ్చి వారు చూపించిన స్మశానవాటిక బావి, కాలువలో చూసినా శవం అచూకి ఏమాత్రం కనిపించలేదు. ముగ్గురు బాలురులలో ఒకడి తండ్రిని అదుపులోకి తీసుకుని విచారించగా ముచ్చుమర్రి ఎత్తిపోత పథకం కాలువ శివారులో శవం వేశామనీ చెప్పడంతో ఎన్‌ఎస్‌ఆర్‌ఎఫ్ బృందం గాలించినా అచూకి లేదు.

దీంతో మరోక అబ్బాయిని పోలీసులు విచారణచేపట్టారు. అబ్బాయి ఇచ్చిన సమాచారం మేరకు ఆదివారం సాయంత్రం జాగిలంతో గాలింపు ప్రారంభించారు. పార్కు, ముచ్చుమర్రి ఎత్తిపోత పథకం కాలువ సమీపం నుండి గుడివద్దకు వెళ్లేలోపు వర్షం రావడంతో పోలీసులు వెనుతిరిగారు. రెండు దఫాలుగా జాగిలం గాలింపునకు వర్షం అంతరాయం కల్గిస్తుందనీ పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ముచ్చుమర్రి ఎత్తిపోతలపథకం కాలువ, కృష్ణానదిలో గాలించారు. అదేవిధంగా అబ్బాయిలు ఇచ్చిన సమాచారం మేరకు కొత్త ముచ్చుమర్రి, వనములపాడు గ్రామాలకు చెందిన స్మశానవాటికలు, సమీపంలో ఉన్న బావులలో గాలించినా అచూకి ఏమాత్రం లభ్యం కావడంలేదు. దీంతో పోలీసు యంత్రాంగమంతా రేయి పగలుఅనకుండా వాంసతి అత్యాచారం హత్యనుక్షేదించేందుకు అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు. డోన్ కెమరాద్వారా శ్రీశైలం నీటి ప్రాంతమంతా నిశితంగా పరిశీలిస్తున్నారు. గ్రామ సమీపం గ్రామాలతోపాటు కృష్ణాపరివాహ ప్రాంతమంతా జల్లెడపట్టి గాలిస్తున్నా వాసంతి అచూకి లభ్యం కావడంలేదు. దీంతో వాసంతి తల్లిదండ్రులు కంటికి కినుకులేకుండా వారం రోజులుగా గడుపుతున్నారు. అభంశుభం తెలియనీ అమ్మాయిని ఎలా చంపడానికి చేతులు వచ్చాయనీ, అల్లారు ముద్దుగా అందరితో కలిసిమెలసి తీరిగే అమ్మాయిని అలా చేసి మాకు కడుపుకోతకు గురిచేశారనీ కన్నీటి పర్యంతమవు తున్నారు. నిందితులనుకఠినంగా శిక్షించాలనీ కోరుతున్నారు.వారి తల్లిదండ్రులు వారిని కదిపితేచాలు వారి మాటలు వింటే ఎదుటివారి హృదయం ధ్రవించకమానదు. అబ్బాయిల బందువులతోకానీ వారితో గానీ మాకు ఏలాంటి శతృత్వంలేదు. మాఅమ్మాయిని మాకు చూపించండి మృతి చెందింటే దహన సంస్కారాలు చేసుకుంటామనీ ఉపముఖ్యమంత్రి వపన్ కళ్యాణ్ సారు మీరైన స్పందించి మాకు న్యాయం చేసి మా కుంటుంబాన్ని ఆదుకోవాలనీ వాసంతి తల్లిదండ్రులు సంగెం మద్దిలేటి, సుజాతలు వేడుకుంటుంటున్నారు.

## అవుకు పర్యాటకంగా తీర్చిదిద్దాలి

- పర్యాటకశాఖ మంత్రికి వినతిపత్రం



**అవుకు, జూలై 14, ప్రభాతవార్తః**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో అవుకుకు ప్రత్యేక స్థానం ఉందని అవుకు జనసేన నాయకులు అజిత్‌రెడ్డి మరియు ఎవి ప్రసాద్‌లు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర టూరిజం కల్చర్ మరియు సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందులు దుర్గేష్‌ను జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మంత్రి కందుల దుర్గేష్‌కు మండలంలోని సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. అదేవిధంగా అవుకు మండలం యొక్క ప్రతే ్యకతలను జనసేన నాయకులు ఆదివారం నంద్యాల పట్టణంలోని ఆర్అండ్ బి గెస్ట్‌హౌస్‌లో మంత్రికి వివరించారు. అవుకు మండలాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని వారు మంత్రిని కోరారు. రాష్ట్రంలో అవుకు మండలానికి ప్రత్యేక స్థానం ఉందని వారు తెలిపారు. అవుకు మండలంలో ఎర్రమల కొండలు, పురాతన దేవాలయాలు ఉన్నాయని గుర్తుచేశారు. రాజుల కాలం నుండి అవుకు మండలం తలమానికంగా ఉన్నాయని తెలిపారు. పురాతన దేవాలయం అయిన సూర్యభగవానుని దేవాలయం అవుకు మండలం శివవరం గ్రామంలో ఉందని సూర్యభగవానునికి రథసప్తమి పర్వదినాన సూర్యకిరణాలు నేరుగా స్వామివారిని చేరుకుంటాయని వారు తెలిపారు. మండలంలో సహజసిద్ధమైన కొండల మధ్య రెండు భాగాలతో కూడిన జలాశయం ఉందని ఈజలాశయంను పర్యాటకరంగా అభివృద్ధి చేయడానికి అన్నివిధాలుగా అనుకూలంగా ఉందని మంత్రికి తెలిపారు. అదేవిధంగా మండలానికి సమీపంలో యాగంటి క్షేత్రం, శ్రీపోతూలూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞాన రాసిన ప్రదేశం మరియు బెలుం గుహలు ఉన్నందున అవుకు జలాశయంను అభివృద్ధి చేయడానికి అనువైన ప్రదేశమని వారు తెలిపారు. అవుకు జలాశయం వల్ల మండలంలోని రామాపురం, చెర్లోపల్లి గ్రామాల్లో వున్న నాపరాతికి దేశంలో ప్రత్యేక గుర్తింపు వచ్చిందని వారు తెలిపారు. అవుకు మండలంలోని జలాశయం, శ్రీ సూర్యభగవానుని దేవాలయం, నాపరాతి గణులు తలమానికంగా మరియు పర్యాటకపరంగా, సినిమాటోగ్రఫీ పరంగా అభివృద్ధి చేయాల్సిందిగా వారు మంత్రికి తెలియజేశారు.

## జింకను చంపిన.. చిరుత

**క్రిష్ణగిరి, జూలై14,ప్రభాతవార్త**

మండల పరిదిలోని కటారుకొండ గ్రామ సమీపాన ఉన్న కొండ ప్రాంతములో పోలాల వద్ద జింకను చంపి చిరుతపులి తినివేసింది.కొంత మంది పశువుల కాపరులు,గొర్రెల కాపరులు చనిపోయిన జింక మృతదేహంను చూసి పోలీసులకు సమాచారం అందించారు.పారెస్టు బీట్ ఆఫీసర్ రామచంద్రుడు సంఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు.చిరుత పాదముద్రలను గమనించారు.చిరుత పులి దాడికి పాల్పడి చంపివేసినట్లు తెలిపారు.కొండ ప్రాంతమునకు వె ళ్లె వారు అప్రమత్తంగా ఉండాలన్నారు.త్వరలోనే దానిని పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం జింక కలేభరాన్ని దహనం చేశారు.



## శ్రీశైల మల్లన్న దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



**శ్రీశైలంప్రాజెక్టు, జూలై14,ప్రభాతవార్త**



అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంను ఆదివారం నాడు ఏపి హైకోర్టు న్యాయమూర్తి వెంకట జోతి ర్మయి ప్రతాప్ శ్రీశైల మల్లన్న దర్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్నారు.వారికి ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఆలయ ఈఓ పెద్దిరాజు సాదర స్వాగతం పలికారు.అనంతరం శ్రీస్వామిఅమ్మవారి ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వారికి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ప్రాకార మండపంలో ఈఓ డి.పెద్దిరాజు శ్రీస్వామివారి శేషవస్త్రములతో ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్

**మంత్రాలయం,జూలై 14,ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటక ఎక్సై ్జ్ డిప్యూటీ కమీషనర్ రవీంద్రకుటు ంబ సమేతంగా మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్దంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట పిఆర్ఓ వ్యాసరాజాచారి, బిందుమాధవ్, నాగేష్, రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.



## టీడీపీ వైసీపీ పార్టీలు ప్రత్యేక హోదా సాధించాలి - మాజీ మంత్రి శైలజనాథ్

**కర్నూలుకలెక్టరేట్, జూలై 14, ప్రభాతవార్త:**



రాష్ట్ర విభజన జరిగి పది సంవత్సరాలు అయిన సందర్భంగా రా ష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక హోదాను అధికార తెలుగుదేశం పార్టీ, ప్రతిపక్ష పార్టీ వైఎసా ్సర్‌సీపీ ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేశాయని మాజీ మంత్రి శైలజనాథ్ తెలిపారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి శైలజనాథ్ మాట్లాడుతూ 2014-2019 వరకు అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు, 2019-2024 వరకు అధికారంలో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించకుండా ఆంధ్రరాష్ట్ర ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామి అయిన తెలుగు దేశం పార్టీ మరియు రాజ్యసభలో 11 మంది ఎంపిలను కలిగిన వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక హోదా సాధించాలని అందుకు అవసరమైతే ఇరు పార్టీలు కలిసి ముందుకు వెళ్లాలని వారు కోరారు. కేవలం ప్యాకేజీల కోసం కాకుండా మరియు వారి వ్యక్తిగత కేసుల కోసం రాజీపడకుండా ఆంధ్ర రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం ప్రత్యేక హోదా తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఇందులో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కూడా భాగస్వామి అయినందున వారు కూడా ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక హోదా తీసుకురావాలని, రా ష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలన్ని కలిసి బీజేపీ మెడలు వంచి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అలాగే కర్నూలు జిల్లా అభివృద్ధి కోసం ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత ్వం గుండ్రేవుల ప్రాజెక్టు, తుంగభద్ర ప్రాజెక్టు, హైకోర్టు ఏర్పాటు మరియు రైల్వే కోచ్ నిర్మాణానికి సంబంధించిన పనులను తొందరగా పూర్తి చేయాలని అలాగే వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి ఉత్తరా ంధ్ర మరియు రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజి సాధించాలని కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజిని వెనుకబడిన ప్రాంతాలకు అమలు చేయాలని కోరారు. దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఉంటే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయి ప్రత్యేక హోదా సాధించేవారమని కావునా ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అన్ని పార్టీలు ఒత్తిడి తెచ్చి ప్రత్యేక హోదా సాధించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక హోదా తెచ్చేందుకు మా వంతుగా పోరాడుతామని శైలజనాథ్ పేర్కొన్నారు. అనంతరం డీసీసీ అధ్యక్షులు బాబురావు మాట్లాడుతూ ప్రత్యేక హోదా సాధించడం వల్ల అనేక రాయతీలతో కూడినటువంటి ప్యాకేజిలు రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చి పరిశ్రమల ఏర్పాటుకు మరియు సబ్సిడీలు పొంది రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎంతగానో ఉపయోగడపతుందని కావునా అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక హోదా సాధించాలని కోరారు.ఈకార్యక్రమంలో కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ, పీసీపీ అధికార ప్రతినిధి చిన్న రామాంజనేయులు, డీసీసీ ఉపాధ్యక్షులు కె.వెంకటరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిలా ్ల చైర్మన్ లాజరస్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ప్రమీల మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.